నేటి దినపత్రిక
# సూర్య
శనివారం
4 నవంబర్
2023
పేజీలు 8
గుంటూరు
పల్నాడు



## మాచర్లలో...
# జన ప్రభంజనం



**నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు, మాచర్ల**

స్వరాలు మారాయి.. బడుగులే లక్ష్యంగా వైసిపి వ్యూహాత్మకంగా ప్రయాణిస్తుంది. ఇప్పటివరకు ఒక ఎత్తు.. భవిష్యత్తు మరో ఎత్తు అంటూ నినదిస్తోంది. బడుగుల సాధికారతే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా బస్సుయాత్ర ప్రారంభించిన వైసిపి పల్నాడు జిల్లాలో తన సత్తా చాటుకుంది. శుక్రవారం మాచర్ల నియోజకవర్గం లో సామాజిక సాధికారత బస్సుయాత్రను పల్నాడు జిల్లా అధ్యక్షుడు,మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన సామాజిక సాధికారత సభ, అనంతరం చేపట్టిన ర్యాలీ జన నినాదాలతో హోరెత్తింది. పల్నాడు జిల్లాలో ఇప్పటికే తిరుగులేని ఆధిపత్యాన్ని కనబరిచిన వైసిపి బస్సు యాత్రతో మరింత ముందుకు దూసుకెళ్తోంది. గతంలో ఏ ప్రభుత్వము, ఏ రాజకీయ పార్టీ బడుగు వర్గాలు కల్పించని రాజకీయ ప్రాధాన్యతను వైసీపీ ఇచ్చిందని నేతలు పేర్కొన్నారు. సాయంత్రం సభకు ముందు ఏర్పాటుచేసిన మరో సభలో ఎంపీ విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రసంగించారు.

వైఎస్సార్‌సీపీ సామాజిక సాధికార యాత్ర అయిదో రోజు కొనసాగుతోంది. అందులో భాగంగా దివిసీమైన అవనిగడ్డలో నేడు దిగ్విజయంగా బస్సు యాత్ర సాగింది. అక్కడ జరిగిన బహిరంగా మిగతా 3వ పేజీలో

- సాధికారత బస్సు యాత్రకు జననీరాజనం
- సత్తా చాటిన పిన్నెల్లి బ్రదర్స్
- బడుగుల రాజకీయ సాధికారతే లక్ష్యం
- ఆంధ్ర వైపు చూస్తున్న ఇతర రాష్ట్రాలు
- బడుగుల రాజ్యమే జగన్ ప్రభుత్వం









## జగనన్నకు చెబుదాం అర్జీలను
# సత్వరమే పరిష్కరించాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్

**తెనాలి, మేజర్ న్యూస్**

ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను సంతృప్తికర స్థాయిలో పరిష్కరించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్. జగన్ మోహన్ రెడ్డి మే 9న ప్రారంభించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి ప్రభుత్వ యంత్రాంగానికి చెందిన అధికారులు హాజరై ప్రజల సమస్యలకు మెరుగైన పరిష్కారం అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తెనాలి కొత్తపేట లోని రామకృష్ణకవి కళా క్షేత్రంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి , సంయుక్త కలెక్టర్ జి.రాజ కుమారి , తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలసి ప్రజల నుండి 79 ఫిర్యాదులను స్వీకరించడం జరిగింది. వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ అర్జీదారులు అందించిన ఫిర్యాదులను ఆన్లైన్ లో నమోదు మిగతా 3వ పేజీలో

## వ్యర్థాలను సేకరించేందుకు
# ఈ ఆటోలు సిద్ధంగా ఉన్నాయి

### కమిషనర్ కీర్తి చేకూరి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

కర్బన వ్యర్థాల నిర్వహణలో గుంటూరు నగరపాలక సంస్థ ప్రణాళికాబద్దంగా చర్యలు తీసుకుందని, ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్, వ్యర్థాల సేకరణకు ఈ–ఆటోలను అందుబాటులోకి తెచ్చామని నగర కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. ది ఇంటర్నేషనల్ వియన్నాఎనర్జీ అండ్ క్లైమేట్ ఫోరం కాన్ఫరెన్స్ లో భాగంగా ఆస్ట్రియా రాజధాని వియన్నాలో శుక్రవారం జరిగిన సొల్యూషన్ సెషన్ లో పాల్గొన్న నగర కమిషనర్ గుంటూరు నగరంలో ఘన వ్యర్థాల నిర్వహణలో తీసుకున్న ఆధునిక విదానాలను వివరించి, అనంతరం బయో ఎనర్జీ ప్లాంట్ ని సందర్శించారు. కమిషనర్ మాట్లాడుతూ కర్బన వ్యర్థాల నిర్వహణ అనేది వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి ఎంతో కీలకమని, అందుకు గుంటూరు నగరపాలక సంస్థ ప్రత్యేక దృష్టి సారించిం దన్నారు. సంగంజాగర్లమూడి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ లో 500 కిలో వాట్ల సామర్ధ్యంతో ఫ్లోటింగ్ సోలార్ ఎనర్జీ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్లాంట్ ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్ ను నగరంలో నూతనంగా అందుబాటులోకి తెచ్చిన ఈ–ఆటోలకు చార్జింగ్‌కి ఉపయోగిసు_న్నామని తెలిపారు. నగరంలో ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను సాంకేతిక విదానం ద్వారా నిర్వహణ చేయడం ద్వారా జీరో ల్యాండ్ ఫిల్ దిశగా కృషి చేస్తున్నామన్నారు. డంపింగ్ యార్డ్ ల్లో గతంలో ఉన్న వ్యర్థాలను బయో మైనింగ్ విదానం ద్వారా ప్రోసెసింగ్ చేస్తున్నామని తెలిపారు. గుంటూరు నగరపాలక సంస్థ వ్యర్థాల నిర్వహణలో తీసుకున్న వినూత్న విదానాలకు జాతీయ స్థాయిలో స్వచ్ఛ వాయు సర్వేక్షణ్ లో వచ్చిన గుర్తింపును వివరించారు. రానున్న రోజుల్లో నగర ప్రజల సహకారం, భాగస్వామ్యంతో వ్యర్థాల నిర్వహణ మరింత పగడ్బందీగా చేయడానికి యాక్షన్ ప్లాన్ సిద్దం చేస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం వియన్నాలోని బయో ఎనర్జీ ప్లాంట్‌ని సందర్శించి ప్లాంట్ నిర్వహణ పై వివరాలు అడిగి తెలుసుకున్నారు.




# సహకార రంగంలో డిజిటల్ విప్లవం

### - మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

నగదు రహిత చెల్లింపులతో రైతులకు ఆర్ధిక లావాదేవీలు మరింత సులభతరం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సహకార బ్యాంకుల్లో మైక్రో ఏటీఎం సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి వెల్లడించారు. సహకార రంగంలో ఈ తరహా డిజిటల్ విప్లవం వలన రైతాంగానికి సురక్షితంగా పారదర్శకమైన సేవలు అందుతాయని ఆయన వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ నేతృత్వంలో.. విప్లవాత్మకమైన సంస్కరణలతో.. ఇంటింటికీ సహకారాన్ని చేరువ చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. 6045 కోట్ల టర్నోవర్‌తో రాష్ట్రంలోనే రెండవ స్థానంలో నిలిచిన జీడీసీసీ బ్యాంకును ఆయన ప్రత్యేకంగా అభినందించారు. రానున్న కాలంలో రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానాన్ని దక్కించుకోవాలన్న అభిలాషను ఆయన వ్యక్తం చేశారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పరిధిలోకి వచ్చే అన్ని సంఘాల్లో మైక్రో ఏటీఎం వ్యవస్థకు మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి లాంఛనంగా శ్రీకారం చుట్టారు. శుక్రవారం బ్రాడీపేటలోని జీడీసీసీ బ్యాంకు ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా తొలి దశ కింద మిగతా 3వ పేజీలో

## సిమెంటు పెచ్చులతో ప్రమాద ఘంటికలు



నాదెండ్ల, మేజర్‌న్యూస్: 16 నెంబర్ జాతీయ రహదారిపై సెంట్రల్ లైన్ పనులు హైవే అధికారులు కొద్ది రోజులుగా నిర్వహిస్తు న్నారు. అయితే డివైడర్లు ఏర్పాటు కోసం డ్రిల్లింగ్ చేయగా సిమెంట్ అచ్చులు రోడ్డుపై పడుతున్నాయి. వాటిని అలాగే వదిలేయ టంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. హైవేపై లేకుండా చేయాలని వాహన చోదకులు కోరుతున్నారు. తాజాగా నాదెండ్ల మండలం గణపవరం పరిధిలోని శివప్రియ నగర్ సమీపంలో హైవేపై సిమెంట్ రాతి ముక్కలు పడి ఉన్నందున తెనాలికి వెళ్లే యువకుడు వేగంగా బైక్ పై వస్తుండగా ముందు టైరు బ్రిక్ పై ఎక్కడంతో దూరంగా వెళ్లి పడ్డాడు. కాళ్లు చేతులకు స్వల్ప గాయాలయ్యాయి. అదే సమయంలో వెనక వస్తున్న ఏపీ 39 జి ఎల్ 7222 నంబర్ గల కారు గమనించి పక్కకు తీయడంతో తృటిలో ప్రమాదం తప్పింది. కావున కాంక్రీట్ పెచ్చుల్ని హైవేపై పడకుండా సంబంధిత అధికా రులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## జ్ఞానేశ్వర ఫౌండేషన్ వితరణ



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: పట్టణంలోని సుభాని నగ ర్‌కి చెందిన పేద ముస్లీమ్ యువతి షేక్ మీను సుల్తానా వివాహ నిమిత్తం జ్ఞానేశ్వర ఫౌండేషన్ శుక్రవారం వితరణ చాటుకుంది. ఫౌండేషన్ చైర్మన్ జాన్ సైదా 10 వేలు రూపాయలు ఆర్థిక సహాయన్ని అందజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ఫౌండేషన్ నిరుపేదలకు అండగా ఉంటుందన్నారు. పేదలకు వైద్య సాయం, విద్యార్థులకు చదువు మధ్యలో ఆగిపోకుండా ఉండేందుకు ఆర్థిక సాయం చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో 15 వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారా వు తో పాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## పల్నాడు ను కరువు జిల్లాగా ప్రకటించాలి : మేకపోతుల



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: ఖరీఫ్ సీజన్లో వర్షాలు కురకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న కరువు పరిస్థితుల దృష్ట్యా పల్నాడు జిల్లాను కరువు ప్రాంతంగా వెంటనే ప్రకటించాలని సీపీఐ మాచర్ల ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శు క్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నాలుగేళ్లుగా రాష్ట్రంలో వర్షాలు అంతంత మాత్రం గానే కురుస్తున్నా యన్నారు. వర్షాలు సకాలంలో కురవక పోవడంతో నాగార్జునసాగర్ ఆయకట్టు కింద ఉన్న లక్షలాది ఎకరాలు ఇప్పటివరకు ఖరీఫ్ సీజన్ పంటలు వేయలేదన్నారు. ఇప్పటికే పల్నాడు ప్రాంతంలోని వినుకొండ, మాచర్ల, గురజాల నియోజకవర్గం లోని అన్ని మండలాల రైతాంగం కరువుతో కుట్టుమిట్లాడుతున్నారని, ఈ ఏడాది కాలం కలిసి రాకపోవడంతో మరింత అప్పుల ఊబిలో కూరుకు పోయారన్నారు. నష్టాల్లో ఉన్న రైతులను ఆదుకునేందుకు పాలక ప్రభుత్వాలు ముందుకు రాకపో వడం బాధాకరమన్నారు. నీటిపారుదల శాఖ మంత్రి రైతాంగానికి ఇచ్చిన హామీ ప్రకారమే కనీసం ఆరుతడి పంటల కైనా నాగార్జునసాగర్, బుగ్గవాగు రిజర్వాయర్ ద్వారా నీటిని అందించి రైతులను ఆదుకోవాలని, నిర్లక్ష్యం వహిస్తే సీపీఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పల్నాడు ప్రాంతంలో ఉద్యమం చేపట్టక తప్పదని, ఇప్పటికైనా పల్నాడును కరువు జిల్లాగా ప్రకటించి తక్షణమే రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# కరువు తాండవం కనిపించడం లేదా ముఖ్యమంత్రి సారూ!

చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో కరువు విలయ తాండవం చేస్తుంటే చోద్యం చూస్తున్నారా ముఖ్యమంత్రి సారూ అని రాష్ట్ర కాగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏం రాధాకృష్ణ ప్రశ్నించారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇందిరా భవన్‌లో ఆయన పాత్రికేయుల తో మాట్లాడారు. రాష్ట్రంలో వర్షాభావ పరి స్థితులు నెలకొనడంతో పాటు నీటి పారు దల ప్రాజెక్టులు కూడా జలకళను కోల్పోయిన పరిస్థితుల్లో రైతులు వేసిన పంట లు ఎండిపోయి అపార నష్టం వాటిల్లిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కరవు తాండవి స్తూ 400 పైగా మండలాల్లో పంటలకు తీవ్రనష్టం వాటిల్లిందన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం కేవలం 103 మండలాల్లోనే కరవని ప్రకటించి చేతులు దులిపేసుకుం దని మండిపడ్డారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో పంటలు ఎండిపోయి రైతులు కన్నీరు పెడుతుంటే ఒక్క మండ లాన్ని కూడా కరవు మండలంగా ప్రకటించక పోవడం శోచనీయమని, సాక్షాత్తు సీఎం సొంత జిల్లా కడపలోనూ అదే పరిస్థితి నెలకొందని అన్నారు. కరవుకోరల్లో చిక్కు కున్న రైతుల్ని ఆదుకోవడానికి మనసు రాని ముఖ్యమ



ంత్రి జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్రంలో అసలు కరవే లేదన్నట్లు వ్యవహరించడం అత్యంత దుర్మార్గంగా ఉంది అని ఎం. రాధాకృష్ణ ఆక్షేపించారు. మాది రైతు ప్రభుత్వం అని బీరాలు పలికే ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి వారి మంత్రు లు, రైతులకు ఏమి సమాధానం చెపుతా రని ప్రశ్నించారు. నమ్మి అధికా రాన్ని కట్టబెడితే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మొండి చేయి చూపిస్తు న్నారని మండిపడ్డారు. ఉమ్మడి గుంటూ రు జిల్లాలో కరవు తీవ్రత అంతకంతకూ పెరుగుతున్నా.. ప్రభుత్వం మొద్దునిద్ర వీడటం లేదన్నారు. పైగా దాన్ని కప్పి పుచ్చే ప్రయత్నం చేస్తోందని దుయ్యబ ట్టారు. నాదెండ్ల మండలం లోని ఎండు గుంపాలెం ,కోమటినేని వారి పాలెం పంట పొలాలను పరిశీలించి రైతులు, వ్యవసాయ కూలీలతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకు న్నట్టు రాధాకృష్ణ వివరించారు. ప్రస్తుత శీతాకాలంలో నే సాగునీరు త్రాగునీరు సమస్య తీవ్రంగా ఉంటే రాబోయే వేసవి కాలంలో త్రాగు నీటి సమస్య ఏ స్థాయి లో ఉంటుందో పాలకులు అధికారులు గుర్తించా లని, రాష్ట్రంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసి త్రాగునీటి సమస్యలు ఏర్పడకుండా చూడాలని కోరారు. నీరు లేక ఎండి పోతున్న మొక్కలను చూస్తే ముందు ముందు ఎండి పోయే గొంతు కలు కళ్ళకు కట్టినట్లు కనిపిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాం గ్రెస్ కార్యదర్శి దార్ల రాజు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు కారుచౌల స్వప్న కుమార్, చిలకా నాగరాజు, కుమ్మర శ్రీహరి, కుంభ హరీష్, బొంతా మురళి, దావల మరియ దాసు, తలారి వీరాస్వామి పాలెపోగు డేనియల్ ఎర్ర సాని కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం



పెదకూరపాడు,మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమంలో భాగంగా ఈరోజు పెదకూరపాడు నియోజకవర్గం క్రోసూర్ మండల పరిధిలోని ఊటుకూరు గ్రామంలో, పెదకూరపాడు నియోజక వర్గం మాజీ శాసనసభ్యులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ పర్యటించారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా శ్రీధర్ మాట్లాడుతూ మహిళ, రైతు, యువత, వెనుకబడిన తరగతుల సాధికారత, బలోపేతంతోపాటు ఇతర సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమా లతో పేదలను ధనికులుగా తీర్చిదిద్దడానికి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ప్రకటించిన తొలి ఏజెండా లి"భవిష్యత్తు గ్యారెంటీ"లి మ్యానిఫెస్టో గురించి ప్రజలకు తెలియ పరచడానికి, ప్రజలను చైతన్యవంతం చేసి, 2024లో టిడిపి అధికారంలోకి వచ్చాక "భవిష్యత్తుకు గ్యారెంటీ" లోని వాగ్దానాలను ఎటువంటి వివక్ష లేకుం డా, నిబంధనలు విధించకుండా అమలు చేయడంతో పాటు మన రాష్ట్ర అభివృద్ధికి పాటుపడడా నికి చంద్ర బాబు నాయుడు గారు కృషి చేస్తారని, ప్రతి ఒక్కరూ "భవిష్యత్తుకు గ్యారెంటీ - ఇది బాబు గ్యారెంటీ" కార్యక్ర మంలో భాగస్వామ్యు లు కావాలంటే నమోదు చేయించు కోవాలని, పెదకూరపాడు మాజీ శాసనసభ్యులు లిడాక్టర్ కొమ్మాలపాటి శ్రీధం ఊటుకూరు గ్రామంలో "భవిష్యత్తు గ్యారెంటీ" మ్యానిఫెస్టో వివరించి, 2024లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని, నారా చంద్రబాబు నాయుడు గారిని ముఖ్యమంత్రిగా చెయ్యాలని ప్రజలను కోరుతూ, రానున్న 5 సంవత్స రాలలో టిడిపి ప్రకటించిన "భవిష్యత్తుకు గ్యారెంటీ" లోని సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి ఏడాదికి ఎంత ఆదాయం అందబోతుందో ప్రతి ఒక్కరికి వివరించి,"భవిష్యత్తుకు గ్యారెంటీ - ఇది బాబు గ్యారెంటీ" కార్యక్రమంలో నమోదు చేయించి, గ్యారెంటీ కార్డును ఆయా కుటుంబ సభ్యులకు అందజేశారు.

## రైతుల వ్యథలు వినలేని దిక్కుమాలిన ప్రభుత్వం: ప్రత్తిపాటి

చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో కరవు కనలేని, రైతుల వ్యథలు వినలేని స్థితిలో దిక్కుమాలిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఉందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు మాజీమంత్రి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు. అధికారం చేతుల్లో ఉండే ఈ ఆరు నెలలైనా వ్యవసాయరంగంలో నెలకొన్న సంక్షోభం, కరవుకాటుతో రైతులు పడుతున్న ఇబ్బందులపై జగన్ దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. రైతు ఆత్మహత్యల్లో ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ 3వ స్థానంలో ఉందని, రాష్ట్రంలో ప్రతి రైతు కుటుంబంపై 2.45 లక్షల సగటు అప్పు ఉందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగం పట్ల, రైతుల పట్ల ఇదే అలసత్వం, వారి కష్టాలు పట్టని తీరు కొనసాగిస్తే పరి స్థితి మరింత చేయిదాటే ప్రమాదం ఉందని చెప్పారు. ఉ న్న కష్టాలు చాలవన్నట్లు రాష్ట్రంలో కరవు ఉరుము తోం దని అన్నారు. ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకు ఆ ప్రాంతం ఈ ప్రాంతం అనే తేడా లేకుండా కరవు తీవ్ర స్థాయిలో ప్రభావం చూపిస్తోంది. ఎక్కడ చూసినా ఎండిన పంటలు, మండుతున్న రైతుల గుండె లు కరవు తీవ్రతకు అద్దం పడుతున్నాయని వెల్లడిం చారు. 30 లక్షల ఎకరాల్లో సాగు తగ్గితే 103 మండలా ల్లో కరవు ఉందని ప్రకటించడం దారుణమైన విషయం అని మండిపడ్డారు. పచ్చకామెర్లవాడికి లోకమంతా పచ్చగానే కనిపిస్తుంది అంటారని.. జగన్ పరిస్థితి కూడా అలానే ఉన్నట్లుందని అన్నారు. అవినీతి, కుంభ కోణాలకు అల



వాటు పడిపోయి అందరూ అలానే చేస్తార ని చూపించే ప్రయత్నం చేస్తున్నారని ఆక్షేపించారు. జగన్ చెప్పిం దానికల్లా తలూపుతూ కేసులు పెడుతున్న అధికా రులు కనీసం ఎలాంటి పరిణామాలు ఎదుర్కో వాల్సి వస్తుందో ఆలోచిస్తున్నారా? అని ప్రశ్నించారు. ఈ కార్యక్ర మంలో పలువురు పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొ న్నారు.

## ఫుడ్ కమిషన్ చైర్మన్ సార్ వచ్చారు.. వెళ్లారు

కారంపూడి, మేజర్‌న్యూస్: అయన వస్తున్నారు అంటే ఆ మండలంలోని అధికారులకు టెన్షన్.. టెన్షన్. పర్యటన షెడ్యూల్ ఇచ్చారు అంటే అధికారులలో హడావిడి మొద లవుతుంది. అవినీతి, అక్రమాలు చేసేవారిని అసలు క్షమించని నైజం అతను ఎవరో కాదు మన రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ చిత్త. విజయప్రతాప్ రెడ్డి. కారంపూడి మం డలంలో శుక్రవారం అయన పర్యటన మొక్కుబ డిగా సాగింది. మండలంలోని కారంపూడి, మిరియాల గ్రామాలలో చైర్మన్ ప్రతాప్ రెడ్డి పర్యటించి పాఠశాల లకే పరిమితం అయ్యారు. కారంపూ డిలోని మోడల్ స్కూల్ లో తనిఖీ కార్యక్ర మన్ని అయన షెడ్యూల్ లో నిర్ణయిం చుకున్నప్పటికి పాఠశాలలో విద్యార్థిని లతో ముచ్చటి ంచారే తప్ప మధ్యాహ్నం భోజనం పథకాన్ని ఏ మాత్రం తనిఖీ కూ డా చేయలేదు. విద్యార్థినిలతో కొద్దీసేపు ముచ్చటించి జగనన్న గోరుముద్ద పథకాలు అందుతు న్నాయా అని అడిగారే తప్ప పాఠశాలలోని వంట గదిని కానీ మెనూ ప్రకారం వంటలు వండారా లేదా అని కానీ తనిఖీ చేయని పరిస్థితి. దీనితో అయన పర్యటనలో ఆయన వెంట వచ్చిన అధికారులు పాఠశాలలో పనిచేసే వార్డెన్లు సార్ వచ్చారు.. వెళ్లారు అని ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. మిరియాల గ్రామంలో కూడా చైర్మన్ ప్రతాప్



రెడ్డి పర్యటించి అంగనవాడి కేంద్రాన్ని తనిఖీ చేసి అక్కడ అంగన వాడి కార్యకర్తకు బాగా చేయండి అని చెప్పారే తప్ప ఆహార పదార్దాలు ఎలా ఉన్నాయి ఏంటి అని కనీసం రుచిచుసిన ధకాలలు కూడా కనిపించ కపోవ టం అంద రిని ఆశ్చర్యానికి గురిచేసింది. ఫుడ్ కమిషన్ చైర్మన్ కేవలం పాఠశాలలకే పరిమితం అవుతున్నారన్న ప్రచారం కూడా ఈ మధ్యకాలంలో ప్రజలలో వినిపి స్తుంది. ఆహార కమిషన్ చైర్మన్ పేదప్రజలకు అవసర మైన నిత్యవసర సరుకుల పై ఎందుకు ద్రుష్టి సారిం చడం లేదో అర్థం కానీ పరిస్థితి. ఈ మధ్య కాలం లో అయన పాఠశాలలో తనిఖీలు చేయడం పాఠశాల లైబ్రరీ కీ ఐదు పుస్తకాలు ఇవ్వడం ఆయనకు అలవాటుగా మారిందని చెప్పవచ్చు. ఈ మధ్యకాలంలో ఆహార పదార్దాలలో కల్తీ జరుగుతుందని ప్రతిరోజు ఏదొక చోట నుంచి విమర్శలు వస్తూనే ఉన్నాయి ఆహార పదార్దాల తయారీ కేంద్రాలు అయిన హొటల్స్ మొదలగు వాట ిలో కల్తీ నియం త్రణకు ఆహార కమిషన్ కృషి చేయవ లసిన బాధ్యత ఎంతైనా ఉందని అలాంటి వాటి పై కమిషన్ చైర్మన్ తనిఖీలు చేపడితే ప్రజలకు మంచి జరుగుతుందని ప్రజలు భావిస్తున్నారు. కారంపూడి మండలంలో పౌరసరఫరాల పనితీరు ఎలా ఉందన్న ఆలోచన కూడా ఆయనకు తట్టకపోవడం ఆశ్చర్యకరం, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రతి పేదవాడికి ఇంటికే నిత్యావసర సరుకులు అందించాలన్న ఉద్దేశంతో బియ్యం వాహనా లను మంజూరు చేస్తే ఆహార కమిషన్ చైర్మన్ వాటి పనితీరు గురించి కనీసం వాటిని తనిఖీ చేసిన ధఖలాలు కనిపించకపోవడం ఆశ్చర్యకరం. పేదప్రజల కడుపు నిండే కార్యక్ర మల పై దృష్టి పెడితే ప్రతి పేదవాడికి మంచి జరుగు తుందని ప్రజలు భావిస్తు న్నారు. గత వారం రోజుల నుంచి ఫుడ్ కమిషన్ చైర్మన్ పర్యటన మాచర్ల నియోజ కవర్గంలో ఉందని షెడ్యూల్ విడుదల అయినప్పటి నుండి నియోజక వర్గంలో ఒక పక్క అధికారులలో మరో పక్క ఫుడ్ కమిషన్ పరిధిలోకి వచ్చే వివిధ సంస్థలలో టెన్షన్ వాతావరణం నెలకొంది. తీరా చైర్మన్ పర్యటన పాఠశాలలకే పరిమితం కావడంతో పౌరసరఫ రాల సంస్థ అధికారులు, ఆహార పరిధిలోకి వచ్చే పలు సంస్థల యాజమాన్యం ఊపిరిపీ ల్చుకు న్నారన్న మాట అక్షరసత్యంగా చెప్పవచ్చు.

# 700 బస్తాల రేషన్ బియ్యం స్వాధీనం

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో



శుక్రవారం మధ్యాహ్నం బాపట్ల జిల్లా చుండూరు నుండి గుంటూరు జిల్లా చేబ్రోలు మీదుగా గుజరాత్ రాష్ట్ర మునకు లారీ నం. చేసేజిజే 37టి 9984లో రేషను బియ్యాన్ని అక్రమముగా తరలిస్తుండగా పట్టుకున్నారు. అక్రమంగా రవాణా చేస్తున్నట్లు రాబడిన విశ్వసనీయమైన సమాచారముతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టర్ జనరల్ వారి ఆదేశాలు మేరకు, గుంటూరు రీజనల్ విజిలెన్స్ ఎన్ఫోర్స్ మెంట్ ఎస్.పి. కె.ఈశ్వరరావు పర్యవేక్షణలో విజిలెన్స్ ఎన్ఫోర్స్ మెంట్ అధికారులు, చేబ్రోలు లోని విఘ్నేశ్వర సినిమా హాలు వద్ద నిఘా వేసి ఉండగా లారీ నం.GJ37T 9984లోడుతో వెళ్ళుచుండగా, సదరు వాహనమును ఆపి తనిఖీ చెయ్యగా సదరు వాహనములో 700 తెల్ల ప్లాస్టిక్ బస్తాలలో పిడిఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించారు. లారీ డ్రైవర్ ధీరజ్‌ను విచారించగా, చుండూరులోని పద్మశ్రీ రైస్ మిల్‌లో 700 బస్తాల సబ్సిడీ బియ్యంను మేడికొండ రవికుమార్ ఏ గజనీ అను నతను లారీలో లోడ్ చేసినట్లు, ఆయన చెప్పిన ప్రకారం గుజరాత్ తీసుకొని వెళ్తున్నట్లు చెప్పారు. 700 బస్తాలలో బస్తా ఒకింటికి 50 కేజీల చొప్పున 350 క్వింటాళ్ళ పిడిఎస్ బియ్యంను లారీతో సహా స్వాధీన పరచుకున్నారు. 6 ఏ కేసుతో పాటు లారీ యజమాని, డ్రైవర్ మరియు పిడిఎస్ బియ్యం అక్రమ వ్యాపారం చేయుచున్న మేడికొండ రవికుమార్ ఏ గజనీ, చుండూరు పద్మశ్రీ రైస్ మిల్ యజమాని మొత్తం నలుగురు వ్యక్తులపై క్రిమినల్ కేసు నమోదు చేయవలసినదిగా చేబ్రోలు సిఎస్‌డీటీ భువనేశ్వరిని విజిలెన్స్ ఎన్ఫోర్స్ మెంట్ అధికారులు ఆదేశించినారు. పై తనిఖీలలో విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ ఎ.శ్రీహరిరావు, స్థానిక చేబ్రోలు సి.భువనేశ్వరి విజిలెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్నకు చెబుదాం అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)

చేసి రశీదులు అందించడం జరిగింది. అర్జిదారులతో జిల్లా కలెక్టర్ నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఫిర్యాదులను సంబంధిత జిల్లా , మున్సిపల్ , మండల స్థాయి అధికారులకు పరిష్కారం నిమిత్తం అందజేయడం జరిగింది. భోజన అనంతరం క్షేత్రస్థాయికి వెళ్లి అర్జీదారుల సమస్యలను పరిష్కరించాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి మీడియా వారితో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్నకు చెబుదాం కార్యక్రమం క్రింద అందిన అర్జీలన్నింటిని చిత్తశుద్ధితో పరిష్కరించాలని ఆదేశించడం జరిగిందన్నారు. వచ్చిన అర్జీలలో పంచాయతీలకు సంబంధించి సమస్యలు అధికంగా వస్తున్నాయని , చిన్న చిన్న సమస్యలపై జెడ్పి సి.ఇ.ఓ , ఎంపిడిఓలు, డిఎల్డిఓ లతో సంప్రదించి సాంకేతిక సమస్యలు , ఆధార్ సీడింగ్ కు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని, మళ్లి మళ్లి ఇవే సమస్యలు రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యవసాయ అధికారులు గ్రామాలకు వెళ్లి క్షేత్ర స్థాయిలో రైతు భరోసా కేంద్రాలు సందర్శించి రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాల వంటి సమస్యలను పరిష్కరించాలన్నారు. జల వనరుల శాఖ అధికారులు ఆయకట్టుకు సాగు నీటి సమస్యను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ ప్రాజెక్ట్ డైరెక్టర్ అంగన్వాడి కేంద్రాలను పరిశీలించాలని సూచించారు. గృహ నిర్మాణ శాఖ అధికారులను జగనన్న లే అవుట్లలో ఇళ్ళ నిర్మాణ ప్రగతిని పరిశీలించాలన్నారు. గ్రామీణ నీటి పారుదల సంస్థ అధికారులు పంచాయతీలలో, గ్రామాలలో త్రాగు నీటి అంశాలపై సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. పంచాయతీ రాజ్ అధికారులు ప్రాధాన్యత భవనాల నిర్మాణాల పురోగతిని పరిశీలించాలని ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యుల ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం జిల్లా, డివిజన్ మరియు మండల కేంద్రాలలో స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించడం జరుగుతున్నదని తెలిపారు. ఇందుకు గాను జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు ప్రజలు తమ ఫిర్యాదులను టోల్ ఫ్రీ నెంబర్ 1902 కు కాల్ చేసిన పిదప సదరు ఫిర్యాదు జేకేసీ పోర్టల్‌లో నమోదు కావడం జరుగుతుందన్నారు. ఆ మేరకు సంబంధిత అధికారులు ఫిర్యాదులను పరిశీలించి సహేతుకంగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సిఈఓ జె. మోహన్ రావు, పీడీ డీఆర్డీఏ, హరిహర నాథ్, డియం అండ్ హెచ్‌ఓ డా. శ్రావణ బాబు, పంచాయితీ రాజ్ ఎస్.ఇ బ్రహ్మయ్య , జిల్లా పంచాయతీ అధికారిణి కే.శ్రీదేవి, ఆర్.డబ్ల్యు.ఎస్ ఎస్.ఇ సురేష్ , ల్యాండ్ అండ్ సర్వే శాఖ ఏ.డి నాగ శేషు, హౌసింగ్ పీడీ వేణుగోపాల్, పశు సంవర్ధక శాఖ జె.డి వెంకటేశ్వర్లు, గ్రౌండ్ వాటర్ డీడీ వందనం, ఏపీ ఎంఐపీ పీడీ వజ్రశ్రీ, పశు సంవర్ధక శాఖ జె.డి వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ ఎస్.ఈ ఉమామహేశ్వర రావు, జిల్లా ఉద్యాన శాఖాధికారి బి. రవీంద్ర, ఐసీడీఎస్ పీడీ యం. ఉమా దేవి , సిపిఓ శేషశ్రీ, చేనేత జౌళి శాఖ ఏ.డి వనజ, సమగ్ర శిక్ష ఏపీడీ విజయలక్ష్మి, తెనాలి మునిసిపల్ కమీషనర్ జశ్వంత్ రావు, ఎలక్ట్రికల్ జే.ఇ చిరంజీవి, డి.ఎల్.డి.ఓ పద్మావతి, డివిజనల్ పంచాయతీ అధికారి స్వరూప రాణి, ఎం.ఇ.ఓ మేకల లక్ష్మీనారాయణ, తెనాలి ఆర్టిసి డిపో మేనేజర్ ఎ.రాజశేఖర్, తహశీల్దార్ రవి బాబు, జిల్లా అధికారులు, మండల అధికారులు, సచివాలయాల సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# సామాజిక సాధికార యాత్రను జయప్రదం చేయండి : బందా రవీంద్రనాథ్, బత్తుల దేవానంద్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

పేదరికం పోవాలి అంటూ అందరూ నినాదాలు ఇచ్చారే కానీ ఎవరూ దాన్ని ఆచరణలో పెట్టిన పాపాన పోలేదు..ఒక ముఖ్యమంత్రి జగన్ తప్ప.. అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు క్లస్టర్ - 4 అధ్యక్షుడు, గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, వైసీపీ గుంటూరు క్లస్టర్ - 3 అధ్యక్షుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్ వ్యాఖ్యానించారు. గత పాలకులకు భిన్నంగా కేవలం పేదల కోసమే జగనన్న పాలన సాగిందని వారు తెలిపారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలో సామాజిక సాధికారత సాధ్యమైందని వారు అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో ప్రతిష్టాత్మకంగా జరుగుతూ శనివారం గుంటూరు చేరుకుంటున్న సామాజిక సాధికార యాత్రను జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. బృందావన్ గార్డెన్స్‌లోని ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి క్యాంపు కార్యాలయంలో శనివారం సాయంత్రం బత్తుల దేవానంద్ అధ్యక్షతన వైసీపీ క్లస్టర్ - 3 ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. సమావేశంలో బందా రవీంద్రనాథ్, బత్తుల దేవానంద్ మాట్లాడుతూ, గడప గడపకు మన ప్రభుత్వం వెళ్తోందనీ.. ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయనీ.. తెలిపారు. గతంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాల కోసమే వాడుకున్నారని, కానీ బలహీనవర్గాలకు పెద్దపీట వేసిన ఘనత జగనన్న ప్రభుత్వానిదే అని వారు ఉద్ఘాటించారు. ఈ నేపథ్యంలో పేదవాడి పార్టీ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సామాజిక సాధికార యాత్రకు మద్దతు తెలిపి, జగనన్న పాలనలో మైనారిటీ, వెనుకబడిన, బడుగు బలహీన వర్గాలకు జరిగిన మంచిని గొంతెత్తి చాటడానికి ముందుకు రావాలని కోరారు. సమావేశంలో జేసీఎస్ ఇన్‌ఛార్జ్ ఇన్నారెడ్డి, పార్టీ నేతలు గౌరీపతి శర్మ, జక్కా శ్రీనివాస్, గులేచా, ఆంజనేయులు, శ్రీనివాస్, గిరి రాము, దుర్గ, దినేష్, రహంతుల్లా, ఆదాం సాహెబ్, రాజా యాదవ్, మల్లి, బాలాజీ, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# సహకార రంగంలో డిజిటల్ విప్లవం

(మొదటి పేజీ తరువాయి)

నాబార్డ్, ఆప్కాబ్ సంయుక్త సహకారంతో ప్రయోగాత్మకంగా 65 మైక్రో ఏటీఎం సెంటర్లను మంత్రి ప్రారంభించారు. మిగిలిన సంఘాల్లో దశలవారీగా ఏర్పాటు చేయడం జరుగుతుందని బ్యాంకు సీఈఓ కృష్ణవేణి వివరించారుఈ సందర్భంగా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో సహకార రంగానికి ఊపిరిలూదిన ఘనత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డికే దక్కుతుందని తెలిపారు. తర్వాత టీడీపీ హయాంలో మళ్ళీ నిర్వీర్యమైన సహకార బ్యాంకింగ్ వ్యవస్థను ముఖ్యమంత్రి వైయస్ జగన్ బలోపేతం చేశారని చెప్పారు. జగన్ సీఎం అయిన తర్వాత ఈక్రాప్ బుకింగ్‌తో నిధుల దుర్వినియోగానికి తావు లేకుండా పారదర్శకంగా రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం సహకార రంగంలో తెచ్చిన సమూల మార్పుల ఫలితంగా నే రాష్ట్రంలోని అన్ని సహకార బ్యాంకులు లాభాల బాటలో పయనిస్తున్నాయని తెలిపారు. ఈ సహకార స్ఫూర్తిని మరింత సమరోత్సాహంతో ముందుకు తీసుకెళ్ళాలని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పాలకవర్గం, జీడీసీసీ సిబ్బందికి పిలుపునిచ్చారు. అనంతరం అత్యుత్తమ పనితీరు ప్రదర్శించిన సహకార సంఘాల సిబ్బందిని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి సత్కరించారు. దీనికి ముందుగా రికార్డు స్థాయిలో టర్నోవర్ సాధించిన దానికి గుర్తుగా మంత్రి భారీ కేక్ కట్ చేశారు. అనంతరం కాసా బ్రోచర్‌ను ఆవిష్కరించారు. జీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు (లాలుపురం రాము) మాట్లాడుతూ, తాను బ్యాంకు ఛైర్మన్ అయ్యే నాటికి 1800 కోట్లుగా ఉన్న బ్యాంకు టర్నోవర్‌ను గడిచిన ఐదేళ్ళ అతి స్వల్ప కాలంలోనే 6045 కోట్లకు విస్తరించినట్లు వెల్లడించారు. బ్యాంకు ఉద్యోగులు, సిబ్బంది సహకారంతో పాటు ముఖ్యమంత్రి వైయస్ జగన్ నేతృత్వంలోని ప్రభుత్వ ప్రోత్సాహంతోనే ఇది సాధ్యమైనట్లు తెలిపారు. వాణిజ్య బ్యాంకులకు దీటుగా వినియోగదారులకు అవకతవకలకు ఆస్కారం లేని అత్యుత్తమ సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. ఈ క్రమంలోనే రైతు పిల్లల ఉన్నత విద్యకు విద్యా రుణాలు అందించే అంశం.. కోల్డ్ స్టోరేజీల ద్వారా రుణాలు మంజూరు చేస్తున్న విషయం.. మహిళా స్వయం సహాయక సంఘాలకు అతి తక్కువ వడ్డీకే రుణసౌకర్యం కల్పించడం వంటి తదితర రైతాంగ ప్రయోజన వ్యవహారాలు ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తున్న ఏకైక బ్యాంకుగా రాష్ట్రంలోనే జీడీసీసీ గుర్తింపు పొందినట్లు ఆయన వివరించారు. ఈ సేవలను మరింత సులభతరం, సురక్షితం చేసేందుకే మైక్రో ఏటీఎం వ్యవస్థకు బీజం వేసినట్లు ఆయన పేర్కొన్నారు. దీన్ని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించుకోవడం శుభపరిణామని లాలుపురం ప్రకటించారు. బ్యాంకు సీఈఓ కృష్ణవేణి మాట్లాడుతూ, ఇప్పటికే గ్రామీణ రైతాంగానికి విశిష్ట సేవలు అందజేస్తున్న తమ బ్యాంకు ఇకపై డిజిటల్ బ్యాంకింగ్‌లో కూడా రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలుస్తుందని తెలిపారు. సహకార సమైక్య పేరున అక్టోబర్ 30 నుంచి జనవరి 30వ తేదీ వరకు 50వేల కొత్త ఖాతాల ఏర్పాటే లక్ష్యంగా స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆప్కాబ్ ఛైర్‌పర్సన్ మల్లెల జాన్సీరాణి, జడ్పీ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా, ఎమ్మెల్యే మద్దాళి గిరి, రాష్ట్ర సహకార మరియు మార్కెటింగ్ సలహాదారులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, ఆప్కాబ్ ఎండీ శ్రీనాథ్ రెడ్డి, డైరెక్టర్లు రామయ్య, హరిబాబు, ఏడుకొండలు, గోవింద నాయక్, శివ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మాచర్లలో.. జన ప్రభంజనం

(మొదటి పేజీ తరువాయి)

సభలో వైయస్ఆర్సీపీ నేతలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలనుద్దేశించి ప్రసంగించారు. బీసీలకు 56 కార్పొరేషన్లు ఇచ్చిన జగనన్నకు అండగా నిలుద్దామని పిలుపునిచ్చారు. దేశంలో సామాజిక న్యాయాన్ని పాటించిన ఏకైక ముఖ్యమంత్రి జగనన్నేనని పేర్కొన్నారు.బడుగు, బలహీన వర్గాలు భారీ ఎత్తున తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కారుమూరి నాగేశ్వరరావు, , మేరుగ నాగార్జున, ఎంపీలు నందిగం సురేష్, మోపిదేవి వెంకటరమణ, ఎమ్మెల్సీలు జంగా కృష్ణమూర్తి, పోతుల సునీత, ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

**మనం నమ్ముకున్న మనిషి నమ్మకాన్ని నిజం చేసే మనిషి**

ఈ నాలగేళ్లు మనల్ని పరిపాలించిన వ్యక్తి, మనం నమ్ముకున్న మనిషి నమ్మకాన్ని నిజం చేసే మనిషి నేతలు ఉద్ఘాటించారు. మనం ఓటు వేసిన వారికి, వేయని వారికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్ దే అని పేర్కొన్నారు. సీఎం జగన్ పాలనలోనే సామాజిక న్యాయం జరిగిందని. 56 కార్పొరేషన్లు ఇచ్చిన ఘనత సీఎం జగన్‌దేనని ప్రశంసించారు. రావాలి జగన్.. కావాలి జగన్ అని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. టీడీపీ హయాంలో 36 వేల కోట్లతో కత్తెరలు,ఇస్త్రీ పెట్టెలు ఇచ్చి తిరిగి డబ్బు కట్టించుకున్నారని విమర్శించారు. లక్ష కోట్లతో తిరిగి చెల్లించే అవసరం లేకుండానే సీఎం సాయం చేశారని ప్రస్తావించారు

**సామాజిక న్యాయాన్ని పాటించిన ఏకైక సీఎం జగనన్నే: ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి**

దేశంలో ఏ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రీ సామాజిక ధర్మాన్ని పాటించలేదని, సామాజిక న్యాయాన్ని, ధర్మాన్ని పాటించిన ఏకైక ముఖ్యమంత్రి మన జగనన్న నేతలు అన్నారు. వంద కోట్లు ఇస్తే చంద్రబాబు రాజ్యసభ సీటు ఇచ్చేవాడని, బీసీలకు కొమ్ములున్నాయా అని చంద్రబాబు అంటాడని గుర్తు చేశారు. ఎస్సీల ఓట్లు, బీసీల ఓట్లు, ఎస్టీలు, మైనార్టీల ఓట్లు కావాలి గానీ పదవులు అవసరం లేదంటాడు చంద్రబాబు అని విమర్శించారు. వంగవీటి మోహనరంగాని చంపింది ఎవరు? అని చంద్రబాబు, టీడీపీయే, అలాంటి టీడీపీకి పవన్ మద్దతిస్తున్నాడని దయ్యబట్టారు.

**పేదల సంతోషానికి కారణం సీఎం జగన్:**

అంబేద్కర్, జ్యోతిరావుపూలే, సాహూ మహారాజ్, పెరియార్ రామస్వామి, బాబూజగ్జీవన్ రామ్, మౌలానా అబుల్‌కలామ్ ఆజాద్ లాంటి వారు సామాజిక అసమానతలు తొలగాలని ఉద్యమాలు చేశారని, వారి ఆలోచనలను ఆచరిస్తూ, ముందెన్నడూ లేని విధంగా ఏపీలో సామాజిక విప్లవానికి తెరతీసిన వ్యక్తి సీఎం జగన్ అని మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ధైర్యంగా గుండెమీద చేయి వేసుకొని బతకడానికి కారణం సీఎం జగన్. జగన్ సీఎం అయ్యాక తెల్లరేషన్‌కార్డున్న ప్రతి పేదవాడికీ కార్పొరేట్ వైద్యాన్ని ఇప్పిస్తున్నారని,పేద వాడి పిల్లలకు సీబీఎస్ఈ సిలబస్, కార్పొరేట్ విద్య, స్కూళ్లు బాగు చేయడం, పేదలకు 31 లక్షల ఇళ్ల పట్టాలిచ్చిన ఘనత సీఎం జగన్ గదే అని కొనియాడారు.

**మనం బాగుపడటం పెత్తందారులకు నచ్చకే సీఎం జగన్ పై నిందలు వేస్తున్నారు**

జగనన్న రాక ముందు మనల్ని తక్కువ చేశారని, లోకువగా చూశారని, జగనన్న వచ్చాక మన ప్రభుత్వం, మన పాలన, మన ఇంటి వాతావరణం, పథకాలన్నీ ఇంటికి రావడం, పేదవాడు సంతోషంగా ఉన్నాడన్నారు.మనం కోటీశ్వరులుగా ఉంటే వాళ్లకు ఇబ్బందులొస్తాయని జగనన్నపై పెత్తందారులు నిందలేస్తున్నారని దుయ్యబట్టారు. మన పిల్లలు ఇంగ్లీష్ మీడియంలో చదువుకుంటామంటే కోర్టులకెళ్లారని, అమరావతిలో ఎస్సీలు, బీసీలు, మైనార్టీలకు 53 వేల ఇళ్ల స్థలాలు ఇస్తుంటే మురికి కూపాలుగా మారుతాయని చంద్రబాబు కోర్టులో కేసు వేశాడని, చంద్రబాబు ఎస్సీలను వెక్కిరించి జైల్లో కూర్చోబెడితే జగనన్న ఎస్సీలు, బీసీలు జైల్లో కాదు పార్లమెంటులో ఉండాలని తనని పార్లమెంటులో కూర్చోబెట్టారని గుర్తు చేశారు. విజయవాడలోని అంబేద్కర్ విగ్రహం వేలు తాడేపల్లివైపు చూపిస్తుందని, ఇదిగో నా ఆశయాలతో మీ జీవితాలు బాగు చేసే వ్యక్తి తాడేపల్లిలో ఉన్నాడని చూపిస్తున్నట్లు నాకు అనిపిస్తుందని చెప్పారు. "ఏ ఇంటి గడప తొక్కినా రూ.2 లక్షలు - రూ.3 లక్షలు ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం పొందిన పరిస్థితి. రాజకీయంగా, నామినేటెడ్ పదవులు, మంత్రివర్గంలో, 50 శాతం పైచిలుకు సామాజిక వర్గాలకు ఇచ్చారు. రాజ్యసభ సీట్లను చంద్రబాబు రూ.50 కోట్లు, రూ.100 కోట్లు అని బేరం పెట్టేవాడు. అదే జగన్.. బీసీనైన నన్ను, పిల్లి సుభాష్ చంద్రబోస్, బీద మస్తాన్‌రావు, ఆర్.కృష్ణయ్యను రాజ్యసభకు పంపారు. రాష్ట్రంలో కేరాఫ్ అడ్రస్ లేని చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్ మళ్లీ జనాన్ని మోసం చేసేందుకు వస్తున్నారు" అని నేతలు వ్యాఖ్యానించారు. "మంత్రి పదవుల్లో 5 ఎస్సీలకు, 10 బీసీలకు, ఒకటి ఎస్టీలకు ఇచ్చిన ఘనత జగనన్నది. 98 శాతం హామీలు నెరవేర్చి మంత్రులు, ఎమ్మెల్యేలను ఇంటింటికీ పంపుతున్నారు జగనన్న. జగనన్న న్యాయం తరఫున ఉంటాడు. ధర్మం తరఫున ఉంటాడు. చంద్రబాబుకు నిజాయితీ లేదు. అందుకే చాలా పార్టీలతో కలవాల్సిన అవసరం ఉంధన్నారు.

# గో సేవతో మానసిక ఆనందం : అవోపా సభ్యులు



గుంటూరు కల్చరల్, మేజర్ న్యూస్: స్థానిక గుంటూరు వారి తోటలోని గోశాలలో అవోపా అధ్యక్షులు కె.వి.బ్రహ్మం ఆధ్వర్యంలో శుక్రవారం 40వ గోసేవా కార్యక్రమం పూజాదికాలతో శోభా యమానంగా సాగింది. రెండు వందలకు పైగా పాల్గొన్న సభ్యులు గోమాతలను శుభ్రపరచి, పూజలు నిర్వహించి వాటికి పలురకాల తృణధాన్యాలు ఆహారంగా అందించారు. గోసేవతో మానసిక ఆనందాన్ని పొందామని సభ్యులు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అవోపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ భారతీ య హైందవులు ముక్కోటి దేవతలు కొలువైన సమాహారంగా గోవులను భావిస్తూ పూజిస్తారన్నారు.అవోపా సభ్యులు ప్రతివారం గోమాతలకు సేవ చేయడం ఎంతో అభినందనీ యమన్నారు. అధ్యక్షులు బ్రహ్మం మాట్లాడుతూ గోవునుంచి లభించే గో మూత్రం, గోమయంలో పలు లాభాలు దాగి ఉన్నాయన్నారు. అనంతరం గోఆధారిత ఉత్పత్తులను సభ్యులకు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వెచ్చా రాధాకృష్ణయ్య, కోశాధికారి మహంకాళి శ్రీనివాస రావు, చామర్తి రమేష్, జనార్ధనరావు, సాయి రమేష్ తదితర మహిళా సభ్యులు పాల్గొన్నారు.

# ఎంటీఎంసీ పరిధిలో ఏపీ ఎన్జీవో ఉద్యోగుల హెచ్ఆర్ఏ పెంపు



మంగళగిరి మేజర్ న్యూస్ : నగరపాలక సంస్థ పరిధిలో పనిచేసే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించే 16% హెచ్ఆర్ఏను మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని ఉద్యోగులకు కూడా వర్తించే విధంగా ప్రభుత్వం జీవో విడుదల చేయడం పట్ల ఏపీ ఎన్జీవో అసోసియేషన్ మంగళగిరి తాలూకా యూనిట్ అధ్యక్షులు కె శ్రీరాములు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళగిరి ప్రెస్ క్లబ్ ఐబీఎన్ భవన్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థగా 2020 సంవత్సరంలో ఏర్పడిన నాటి నుంచి నగరపాలక సంస్థలో పని చేసే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా 12% హెచ్ఆర్ఏను 16% పెంచాలని వివిధ రూపాల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు దృష్టికి తీసుకువెళ్లామన్నారు. ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు చొరవతో తమ సమస్య పరిష్కారమైందన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో నాలుగు వేల నుండి 4500 మంది రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు జీవో వల్ల లబ్ది చేకూరుతుందన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన జీవో వల్ల నగరపాలక సంస్థలోని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు గతంలో కంటే 2000 నుండి 7వేల రూపాయలు వరకు అదనంగా హెచ్ఆర్ఏ పొందుతున్నారన్నారు. తమ సమస్యపై స్పందించి జీవో విడుదలకు కృషి చేసిన ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావులకు, సహకరించిన జిల్లా రాష్ట్ర ఏపీ ఎన్జీవో అసోసియేషన్ నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ మంగళగిరి తాలూకా యూనిట్ కార్యదర్శి డి బాల నాగేశ్వరరావు, సహాయ అధ్యక్షులు ఆళ్ళ శ్రీనివాస రావు, ఉపాధ్యక్షులు గజ్జలకొండ నాగబ్రహ్మం, ఎన్ సాగర్ పాల్గొన్నారు.

# శాశ్వత ఆటోనగర్ ఏర్పాటు కార్మికుల లక్ష్యం

**పొన్నూరు శాశ్వత ఆటోనగర్ సాధన యూనియన్ అధ్యక్షుడు ఉస్మాన్ మేస్త్రి**



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : పొన్నూరులో శాశ్వత ఆటోనగర్ అభివృద్ధి కార్మికుల అందరి లక్ష్యమని, పొన్నూరు శాశ్వత ఆటోనగర్ సాధన యూనియన్ అధ్యక్షుడు ఎండి ఉస్మాన్ మేస్త్రి అన్నారు. గురువారం పట్నంలోని బాపట్ల రోడ్డు లో నూతనంగా ఏర్పాటుచేసిన పొన్నూరు శాశ్వత ఆటోనగర్ సాధన యూనియన్ కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యాలయాన్ని సీనియర్ కార్మికుడు షేక్ సుభాని ప్రారంభించారు. సభలో ఉస్మాన్ మేస్త్రి మాట్లాడుతూ గత పాతిక సంవత్సరాలుగా పొన్నూరు లో శాశ్వత ఆటోనగర్ ఏర్పాటు చేయాలని పోరాటం చేస్తున్నామన్నా రు. ఆటోనగర్ కార్మికుల కల సాకా రం జరిగే వరకూ ఉద్యమించి పోరా డుతామన్నారు. శాశ్వత ఆటోనగర్ ఏర్పాటు కోసం పాలకులు చిత్తశుద్ధితో కృషిచేసి కార్మికుల అభివృద్ధికి దోహదపడాలన్నారు. 250 మందికి పైగా కార్మికుల కుటుంబాలు గత మూడు దశాబ్దాలుగా రోడ్లకు ఇరువైపులా వివిధ వృత్తుల్లో పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఎంతో కాలంగా శాశ్వత ఆటోనగర్ కోసం ప్రభుత్వాన్ని, పాలకులను నివేదించడం జరిగిందన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా పునరా ఆలోచన చేసి పొన్నూరులో 20 ఎకరాల్లో శాశ్వత ఆటోనగర్ ఏర్పాటు చేయాలని కోరారు. ఎండోమెంట్ భూములు లీజు ప్రాతిపదికపై ఆటోనగర్ ఏర్పాటు ద్వారా కార్మికులకు ప్రయోజనం ఉండదన్నారు. భవిష్యత్తులో కార్మికులు సమస్యలు సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శాశ్వత ఆటోనగర్ సాధన యూనియన్ సభ్యులు బాబు మేస్త్రి, ఎం శ్రీను, జిలాని, సిరాజ్, కాలేశా, శ్రీనివాసరావు, బాషా తదితరులు పాల్గొన్నారు.

# సీఎం జగన్మోహన్ కు జర్నలిస్టులు కృతజ్ఞతలు



తెనాలి,మేజర్ న్యూస్ : జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు శుక్రువారం సీఎం జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో ఆమోదం తెలపడంపట్ల ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ తెనాలి డివిజన్ హర్షం వ్యక్తం చేసింది. శుక్రవారం స్థానిక ఫెడరేషన్ కార్యాలయంలో ఈ సందర్భంగా థాంక్యూ సీఎం అనే కార్యక్రమాన్ని నిర్వహించింది. రాష్ట్ర నాయకులు కనపర్తి రత్నాకర్ మాట్లాడుతూ జర్నలిస్టులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఇళ్ల స్థలాల మంజూరు విషయంపై నేడు ప్రభుత్వం ఆమోదం తెలపడం ఎంతో సంతోషకరమని అన్నారు. ఈ సందర్భంగా సీఎం జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యలపై ఫెడరేషన్ అనేక పోరాటాలు చేసిందని, ఇళ్ల స్థలాలు సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి పలుమార్లు తీసుకువెళ్లిందని అన్నారు. ఈ పోరాట ఫలితంగానే జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు సమస్యలపై కేబినెట్లో నిర్ణయం తీసుకోవడం హర్షనీయమన్నా రు. నియోజకవర్గ అధ్యక్షులు అంబటి శ్యామ్ సాగర్ మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్టుల ను గుర్తించి వారికి కూడా ఇళ్ల స్థలాల మంజూరు చేయాలని కోరారు. డివిజన్ కార్యదర్శి డి దొండపాటి కోటేశ్వరరావు, నియోజక వర్గ కార్యదర్శి పి పున్నయ్య, వేమూరు నియోజకవర్గం అధ్యక్షులు మేకల సుబ్బారావు, ఎస్ ఎస్ జహీర్ బచ్చు సురేష్ బాబు జర్నలిస్టుల స్థలాలు మంజూరు చేసిన సీఎం జగన్మోహన్ రెడ్డికి, స్థానిక శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో డి నాగరాజు, కరేటి సాంబశివ రావు, వి వి ఆర్ నాయుడు, సిహెచ్ చంద్రశేఖర్, ఎ సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ విద్యార్థుల ప్రతిభ




మంగళగిరి మేజర్ న్యూస్: మంగళగిరి టిప్పర్ల బజార్ నారాయణ పాఠశాలలో అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన సీఎస్ఎపిఎస్ పోటీ పరీక్షలలో మంగళగిరి నారాయణ విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారు. 1వ తరగతి విద్యార్థి టి. తన్వి శ్రీ నాగలక్ష్మి 2వ తరగతి విద్యార్థులు వి. అన్విత శాన్వి, వి. కాశీ హర్షిత్ ,3 వ తరగతి విద్యార్థులు ఆర్. రాజ్ఞ సాయి శ్రీ, ఎస్. లోహి తరుణ్, ఏ. గ్రీష్మంత్,4 వ తరగతి విద్యార్థులు ఎం. అబ్దుల్ రాహిల్, 5 వ తరగతి విద్యార్థులు వి అన్న్య, సిహెచ్. కోమలి, బి. అక్షిత్. తమ ప్రతిభను చాటి చెప్పారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎన్ ప్రసన్నాంజనేయులు, ఏ ఓ డి.శ్రీనివాసరావు వైస్ ప్రిన్సిపల్ ఎం .స్వాతి విద్యార్థులను అభినందించారు. తోటి విద్యార్థులు అభినందించారు.

# సంచార జాతులకు ఆహార పొట్లాలు పంపిణీ



తెనాలి,మేజర్ న్యూస్ : పట్టణంలోని కాలువగట్టులపైన,చెట్లకింద నివాసం ఉంటున్న సంచార జాతులకు సినీ దర్శకుడు దిలీప్ రాజా,అయినంపూడి రాకేష్,మిలటరీ ప్రసాద్ ఆహార పొట్లాలను శుక్రవారం పంపిణీ చేశారు. ఇలాంటి నిరాశ్రయులకు తాత్కాలిక వసతి ఏర్పాటుకు స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు రావలసిందిగా దిలీప్ రాజా విజ్ఞప్తి చేశారు.వర్షంలో పసిబిడ్డలతో తడుచుకుంటూనే బ్రతుకుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలో పలు ప్రాంతాల్లో భోజనం ప్యాకెట్లు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు.పంపిణీ కార్యక్రమంలో అమీర్ చౌదరి,రాయుడు పాల్గొన్నారు.

# ఇంచార్జ్ ఎంపీపీగా పద్మావతి

**- 9న ప్రమాణ స్వీకారం**



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: గుంటూరు రూరల్ మండలం ఇంచార్జ్ ఎంపీపీగా ఇంటూరి పద్మావతి నియమితులైరారు. ఇప్పటివరకు ఎంపీపీగా కొనసాగుతున్న పులగం దివ్య ఇటీవల తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మండల ఉపాధ్యక్షురాలుగా ఉన్న పద్మావతికి ఇంచార్జ్ ఎంపీపీగా అదృష్టం తలుపు తట్టింది. మండల ఉపాధ్యక్షురాలుగా ఆమె ఈనెల 9వ తేదీ ఉదయం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ మేరకు మండల పరిషత్ అధికారులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఇంచార్జ్ ఎంపీపీగా ఎంపికైన పద్మావతి అంజిరెడ్డి దంపతులను మాజీ మంత్రి, ప్రత్తిపాడు ఎమ్మెల్యే మేకతోటి సుచరిత అభినందించారు. మండల అభివృద్ధికి కృషి చేయాలని ఆమె కోరారు. పద్మావతి నియామకం నేపథ్యంలో మండలంలో వైయస్సార్ పార్టీ శ్రేణుల్లో ఆనందోత్సాహం వెల్లివిరుస్తోంది. ఇప్పటివరకు స్తబ్దతగా ఉన్న మండలంలోని కార్యకర్తల్లో ఉత్సాహం రెట్టింపైనట్లు కనిపిస్తోంది.

# బడుగుల ఆశాదీపం వైయస్ జగన్

## మాచర్లలో జరిగిన సామాజిక సాధికారత బస్సు యాత్ర, సభ చిత్రమాలిక











## జగన్ పాలన ఓ సామాజిక విప్లవం: ఎంపీ



రెంటచింతల మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన 53 నెలల పాలనలో ఓ సామాజిక విప్లవం తెచ్చి రాష్ట్ర రాజకీయ చరిత్రలో నవశకానికి నాంది పలికారని ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన రెంటచింతలలో ఆయన సామాజిక సాధికారత బస్సు యాత్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ విజయసాయిరెడ్డికి నియోజకవర్గ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వైకాపా శ్రేణులు ఘనస్వాగతం పలికారు. అనంతరం స్థానిక కల్యాణమండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో దాల్ మిల్లు అసోసియేషన్, నర్సరీ యూనియన్, క్వారీ యూనియన్, జూనియర్ లాయర్లు, డాక్టర్లు, అంగనవాడి కార్యకర్తలు, అలా సమస్యలు అడిగి తెలుసుకున్నారు, అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు సామాజిక న్యాయం జరగాలంటే సీఎం జగన్ మోహన్ రెడ్డితోనే సాధ్యమన్నారు. గతంలో సామాజిక న్యాయం, రాజ్యాధికారం చెప్పుకునేందుకు మాత్రమేనని, వర్తమానంలో సీఎం జగన్ మోహన్ రెడ్డి సర్కారు ఆచరణలో చూపి ఎస్సీ, ఎస్టీ ,బీసీ ,మైనారిటీ వర్గాలకు మంత్రివర్గ విస్తరణ, ఎమ్మెల్సీ, కార్పొరేషన్, ట్రస్ట్ చైర్మన్, మార్కెట్ యార్డుల్లో అన్నింటిలోనూ అందరికీ సామాజిక న్యాయం పాటిస్తూ పదవులు అందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కృష్ణదేవరాయలు, పిన్నెల్లి వెంకటరామిరెడ్డి, ఉమా మహేశ్వర్ రెడ్డి,ఎంపీపీ చౌడేశ్వరి, సర్పంచ్ పూజల పుష్పవతి రామయ్య, ఇంచార్జ్ సర్పంచ్ పేర్ల ముత్తయ్య, మాజీ వైస్ సర్పంచ్ ఏరువ ప్రమీల విజయభాస్కర్ రెడ్డి , మాజీ సర్పంచ్ అల్లం ప్రతాప్ రెడ్డి, దుర్గి మిర్చి యార్డ్ వైస్ చైర్మన్ ఆదూరి ఇన్నారెడ్డి, మాజీ దుర్గి మిర్చి యార్డ్ డైరెక్టర్ వెన్న వెంకటేశ్వర్ రెడ్డి, ట్రస్ట్ బోర్డు చైర్మన్ బద్దూరి బ్రహ్మారెడ్డి, మాజీ జెడ్పిటిసి నవులూరి భాస్కర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ గొట్టం బ్రహ్మారెడ్డి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు మద్దిరాల కృష్ణారెడ్డి, ఏరువ ప్రతాపరెడ్డి, ఏరువ శౌరెడ్డి, తూమ్మా ఇన్నారెడ్డి, పావుల సంపూర్ణమ్మ, బొంకూరి తిరుపతి రావు, సాయి మార్ కొండారెడ్డి, కట్టమురి శ్రీనివాసరావు, బిక్షపతి, పలువురు వైకాపా నేతలు ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీని సాగనంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు: యరపతినేని



పిడుగురాళ్ల రూరల్ మేజర్ న్యూస్ నవంబర్ 3 – రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు పెట్టి ఇప్పటికి 52 రోజులు జైల్లో ఉంచి అడుగడుగునా వ్యవస్థల్ని మేనేజ్ చేసి బెయిల్ రాకుండా అడ్డుకున్నారు.మరలా ఇప్పుడు సంబంధం లేని కేసులు పెడుతున్నారు. ఇసుక, లిక్కర్, మైనింగ్ ఈ మూడు వ్యవస్థల్ని మేనేజ్ చేసి మీరు ఇష్టారాజ్యంగా ఉపయోగించుకొని వేలకోట్ల రూపాయలు దండుకుంటున్నారు. ఇసుకలో 40వేల కోట్లు దండుకున్నారు.మైనింగ్ లో లక్ష కోట్లు, లిక్కర్లో లక్ష కోట్లు దండుకున్నారు.తెలుగుదేశం హయాంలో లిక్కర్ పాలసీ అంటే త్రిసభ్య కమిటీతో టెండర్లు పిలిచి,టెండర్లలో ఎవరైతే పాల్గొన్నారో వాళ్ల బ్రాండెడ్ లిక్కర్ ని సరఫరా చెయ్యడం జరిగింది.మీరు వచ్చిన తర్వాత జగన్మోహన్ రెడ్డి సొంత కంపెనీల్లో తయారు చేసిన లిక్కర్,అవి స్టాండర్డ్ కంపెనీలు కావు.ఒక విషపు రంగు నీళ్లతో తయారుచేసి,ఈరోజు ఆ లెక్కలు కూడా మీ ప్రైవేట్ ఖాతాలకు ఆ డబ్బులను మళ్లించి మీ పైశాచికత్వం వల్ల, మీ డబ్బు సంపాదన వల్ల 70 వేల మంది పేద ప్రజానికం మీరు సరఫరా చేసే లిక్కర్ ని తాగి చనిపోయారు. దాదాపు 2 లక్షల మందికి పైగా అవయవాలు పాడైపోయి పక్షవాతం తో మంచాన పడ్డారు.ఇది పాపం కాదా జగన్ మోహన్ రెడ్డి? నువ్వు తప్పు చేసి మరలా ఏ తప్పు చెయ్యని చంద్రబాబు నాయుడుపై కేసులు పెడితే,రేపు మేము వచ్చిన తర్వాత మీ మీద ఎన్ని వేల కేసులు పెట్టొచ్చో! ఒకసారి పరిస్థితిని కూడా అర్థం చేసుకోండి.ఆరోజు ఇసుక ఉచితంగా ఇచ్చాం.పేద ప్రజలు ఆ రోజు తక్కువ ఖర్చుతో ఇల్లు కట్టుకొని,భవన నిర్మాణ కార్మికులు కూడా ఆరోజు ఆనందంగా జీవించారు.ఈరోజు శాండ్ అంతా కూడా అవినీతిలో సెంట్రలైజ్ చేసి,మీ తమ్ముడికి జేపీ ఇండస్ట్రీస్‌ను ఇచ్చి శాండ్ మొత్తం కూడా అవినీతిలో సెంట్రలైజ్ చేసి దోచుకునే పరిస్థితిని నువ్వు తెచ్చి,ఇసుకని మేము ప్రజలకు ఉచితంగా ఇస్తే,మేం తప్పు చేశామని కేసులు పెట్టుకున్నారు.స్కిల్ డెవలప్మెంట్లో లేని కేసులు, అదేవిధంగా ఫైబర్ నెట్‌లో లేని కేసులు అదేవిధంగా అసలు నిర్మాణమే చేయని వాటిపై కేసులు ఇవన్నీ చూస్తే బలితెగించిన విధానంతోని, మీ అధికారం పోవడానికి దగ్గరగా ఉన్నారు.అవినీతి కేసుల్లో సిబిఐ కేసుల్లో జైలు జీవితం గడిపిన జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు నాయుడుని కూడా జైలుకు పంపించాలనే ఒక సైకో మనస్తత్వంతోని ఈ విధమైన కార్యక్రమాలు చేసు కుని, చంద్రబాబు నాయుడుని ఎన్నికల్లో తిరగనివ్వ కుండా అక్రమ పద్ధతుల్లో గెలవాలని చూస్తున్నారు.ఇది జరిగే సమస్యే లేదు. ఎన్నికేసులు పెట్టుకున్నా న్యాయ స్థానాల్లో గెలుస్తాం.ప్రజల వద్దకు తీసుకెళ్తాం. జనసేన–తెలుగుదేశం కూటమి 155సీట్లతోని అధికారంలోకి వస్తుంది. ఈరోజు మాపై పెట్టిన తప్పుడు కేసులు,రేపు మీరు చేసిన ప్రతీ అవినీతిని వెలికి తీసి మీ మీద వందల వేల కేసులు పెట్టిస్తాం. లక్షల కోట్ల రూపాయలు మీరు లెక్కలేకుండా, తప్పుడు లెక్కలతో మీరు తీసుకొచ్చిన అప్పులు కూడా ఏం చేశారో కూడా తెలియకుండా ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తున్నారు. నీ మీద కూడా మేము ఎన్ని కేసులు పెట్టాలో మేము కూడా ఆలోచిస్తాం.దీనికి సహకరించిన అధికారులు ఎవరైనా సరే గుర్తు పెట్టుకోండి భారీ మూల్యం చెల్లిస్తారు. రాష్ట్ర ప్రజల్లో ఈరోజు మీరు చేసిన అవినీతిని కూడా చర్చించుకునే పరిస్థితికి వచ్చారు.

ప్రజలందరూ అప్రమ త్తంగా ఉండి రాష్ట్రంలో ఈరోజు జరుగుతున్న పరిస్థితుల్ని పూర్తిగా అవగాహన చేసుకుని వచ్చే ఎన్నికల్లో 155సీట్లు వచ్చే అవకాశం ఉంది కాబట్టి,ప్రజలు అప్రమత్తంగా ఉండి రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించుకుని పార్టీలకతీతంగా ఈ సైకో ప్రభుత్వాన్ని ఇంటికి పంపించాల్సిన అవసరం కూడా ఉంది. రేపు అధికారంలోకి వచ్చేది తెలుగుదేశం పార్టీ. నాలుగు నెలల్లో ఇంటికి పోయే వైసిపి నేతల మాటలు విని మీరు అడ్డగోలుగా వ్యవహరిస్తే దానికి మీరు కూడా బాధ్యులనీ,అన్ని శాఖలో ఉన్న అధికారులు కూడా తప్పుడు కేసులు బనాయించే విధానాన్ని మానుకోవాలని ప్రెస్ నోట్ ద్వారా తెలిపారు.

## వంగవీటికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ చింతలపూడి అశోక్

పిడుగురాళ్ళ రూరల్ మేజర్‌న్యూస్ : టిడిపి యువనేత వంగవీటి రాధా ఆయన సతీమణి పుష్పవల్లి దంపతులను పల్నాడు హాస్పిటల్స్ అధినేత డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. విజయవాడలోని



రాధా నివాసంలో కలిసి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలి పారు. నవదంపతులైన వంగవీటి రాధా, పుష్ప వల్లిని డాక్టర్ అశోక్ దుస్సాలువాతో సన్మానించారు.

అనంతరం అశోక్‌కుమార్, రాధా కొంతసేపు పలు విషయాలపై చర్చించారు.

## ఏపీ కేబినెట్ భేటీ.లో. కీలక నిర్ణయాలకు ఆమోదం



గుంటూరు, మేజర్ న్యూస్ : కులగణన చేపట్టాలనే నిర్ణయానికి ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. 92 ఏళ్ల తర్వాత కులాలవారీగా లెక్కలు తీస్తున్నట్లు భేటీ తర్వాత మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ తెలిపారు. ఈ మేరకు మంత్రివర్గ నిర్ణయాలను ఆయన మీడియాకు వెల్లడించారు. మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాలివే.. నవంబర్‌లో సంక్షేమ క్యాలెండర్ అమలుకు ఆమోదం. రైతు భరోసా ఆర్థిక సాయం పంపిణీకి ఆమోదం. అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కుల కల్పన. పౌరసరఫరాల కార్పొరేషన్ రుణం తీసుకునేందుకు అనుమతి. ధాన్యం సేకరణ కోసం రూ.5వేల కోట్ల రుణం తీసుకునేందుకు ఆమోదం. పరిశ్రమల ఏర్పాటుకు ఎస్ఐబీలో తీసుకున్న నిర్ణయాలకు ఆమోదం. 467 అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకానికి ఆమోదం. రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహంలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల భర్తీకి అనుమతి. తూ.గో, సత్యసాయి జిల్లాల్లో రవాణాశాఖ యూనిట్ల ఏర్పాటుకు ఆమోదం. ప్రతి ఒక్కరూ ఆరోగ్యశ్రీ యాప్ డౌన్‌లోడ్ చేసుకునేలా నిర్ణయం. ప్రభుత్వ హైస్కూళ్లలో సాంకేతిక నైపుణ్యం కోసం ఇంజినీరింగ్ కళాశాలలతో మ్యాపింగ్. విద్యుత్ బస్సులు, ట్రక్కుల తయారీ సంస్థ పెప్పర్ మోషన్ సంస్థకు చిత్తూరు జిల్లాలో భూకేటాయింపు. గ్రీన్ హైడ్రోజన్ హబ్ ఏర్పాటుకు ఎన్టీపీసీకి అనుమతి. క్రీడాకారుడు సాకేత్ మైనేనికి గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చేందుకు అనుమతి. ఫెర్రో అల్లాయ్స్ పరిశ్రమలకు విద్యుత్ డ్యూటీ 6 పైసలకు తగ్గిస్తూ నిర్ణయం. తీసుకున్నారు.

## ఫైనాన్స్ ఏజెంట్లపై ఆర్బీఐ కీలక నిర్ణయం




గుంటూరు, మేజర్ న్యూస్ : ఇప్పుడు ఉన్న ఖర్చులు భరించడానికి జీతం సరిపోక చాలా మంది బ్యాంకుల్లో లోన్ తీసుకుంటున్నారు. కానీ సమయానికి రుణాన్ని చెల్లించలేక వాటిని వాయిదా వేస్తూ వస్తున్నారు. దాంతో రికవరీ ఏజెంట్లు వారికి ఫోన్ చేసి లోను కట్టాలని చెప్పగా, కానీ వారు తిరిగి రుణం వాయిదా వేయడంతో బెదిరింపులకు పాలడుతున్నారు. కానీ వాటిని తట్టుకోలేక చాలా మంది మానసిక క్షోభను అనుభవిస్తున్నారు. దాంతో ఈ విషయం గురుంచి ఆర్బీఐ కీలక నిర్ణయం తీసుకుంది. అదే ఏంటంటే బ్యాంకులో లోన్ తీసుకున్న వారి నుంచి డబ్బు వసూలు చేసే రికవరీ పర్సన్స్, ఫైనాన్స్ ఏజెంట్లపై %=దీ×% కీలక నిర్ణయం తీసుకుంది. అది ఏంటంటే ఉదయం ఎనిమిది 8 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు మాత్రమే ఖాతాదారులకు మరియు హామీదరులకు ఫోన్లు చేయాలని ఆర్బీఐ గురువారం కఠిన షరతును విధించింది. బ్యాంక్ లు, నాన్ బ్యాంక్ సంస్థలు, విధాన రూపకల్పన, కేవైసీ నిబంధనలు నిర్ణయించడం వంటివి ఔటసోర్స్ చెయ్యకూడదని చెప్పింది. డైరెక్ట్ బ్యాంక్ సేల్స్ ఏజెంట్లు, మార్కెటింగ్ ఏజెంట్లు, అలాగే రికవరీ ఏజెంట్ల కోసం ఆర్బీఐ ఆమోదించిన నియమాలనే పాటించాలి అని చెప్పింది. ఏజెంట్లకు కొత్తగా ట్రైనింగ్ లోన్ తీసుకున్న ఖాతాదారులతో, హామీదారులతో ఎలా మాట్లాడే దాన్ని గురుంచి అంటే వారిని బెదిరించడం, వేధించడం లాంటివి చెయ్యకుండా వారితో సామరస్యంగా మాట్లాడి రుణాన్ని చెల్లించేలా నేర్పిస్తుంది. అదేవిధంగా ఏవైనా ఉత్పత్తుల గురుంచి వివరించే విధానంను కూడా శిక్షణను ఇవ్వాలని కోరింది. దీనికి తోడు ఏ సమయంలో ఖాతాదారులతో మాట్లాడాలి, వారి సమాచారాన్ని ఎంత గోప్యంగా ఉంచాలో కూడా ట్రైనింగ్ ఇవ్వాలని నిర్ణయిస్తూ తన ముసాయిదాలో పేర్కొంది. ఏ నెల 28న దీనిని అమలు చేయనున్నట్లు ఆర్బీఐ పేర్కొంది. ఈ విషయాన్ని అన్ని బ్యాంకు ఏజెంట్లు, నాన్ బ్యాంకు ఏజెంట్లు ముందుగా గుర్తిస్తూ నియమ నిబంధనలను పాటించాలి.

## ప్రజల సంక్షేమం కోసం బాధ్యత తో పని చేస్తా : కిలారి వెంకట రోశయ్య



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : నిరుపేద ప్రజలకు సొంత ఇంటి కల కల సాకారం చేయటానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న లేఔట్ కాలనీల ద్వారా నివేసిన స్థలాలు పంపిణీ చేయడం జరిగిందని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య పేర్కొన్నారు. చేబ్రోలు మండలం తోట్లపాలెం గ్రామంలోని జగనన్న లేఅవుట్ కాలనీలో నిర్మించిన పక్కా గృహాల సముదాయం ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించా రు. సభకు వైసీపీ నాయకులు. కె అశోక్ కుమార్ అధ్యక్షత వహించారు. సభలో ఎమ్మెల్యే రోశయ్య మాట్లాడుతూ పేదలందరికీ గృహ నిర్మాణం చేయాలన్నదే సీఎం జగన్ లక్ష్యమని చెప్పారు. అర్హత ప్రామాణికంగా గుర్తించి పేదలకు నివేశన స్థలాలు అందజేయడం జరిగిందన్నారు. ఎస్టీ కాలనీ లకు మహర్దశ కల్పిస్తూ విఆర్ఓ సంస్థతో కలిసి ప్రభుత్వం సంయుక్తంగా జగనన్న కాలనీలో గల 59 గృహాలలో మొదటి విడతగా నిర్మించిన 29 గృహాలను రిబ్బన్ కట్ ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ప్రారంభించారు. ఈ సంద ర్భంగా శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య విఆర్ఓ సంస్థ మేనేజ్మెంట్ కు ప్రభుత్వ హౌసింగ్ డిపార్ట్మెంట్ కు ప్రత్యేక అభినందనలు తెలియ చేశారు. సభలో మరో ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్పీ చైర్ పర్సన్ కత్తెర హెన్రీ క్రిస్టినా మాట్లాడుతూ పేదలందరికీ గృహ నిర్మాణం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని చెప్పారు .ఈ కార్యక్ర మంలో హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి వేణుగోపాల రావు, ఎంపీపీ కొక్కిలిగడ్డ సాహితీ, జి డి సి ఎంఎస్ డైరెక్టర్ కుర్ర పాములు, చేబ్రోలు మండల తహసిల్దార్ కె.వి. గోపాలకృష్ణ, ఎంపీడీవో బాబు రావు, వీఆర్వో సంఘం డైరెక్టర్ పీటర్, వీఆర్వో సంస్థ యాజమాన్యం, మండల వైసీపీ అధ్యక్షుడు పెద్ద మస్తాన్ ,సొసైటీ అధ్యక్షుడు చందు సాంబశివరావు, ఎంపీటీసీ అంజనాదేవి, ఆశాజ్యో తి, అజయ్ కుమార్, వీఆర్వో సంఘం నిర్వాప ాకులు వేలంగని రాజు, డానియల్ ,స్టేట్ ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ దాసరి నారాయణరావు, తోట్లపాలెం గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మండల పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపునకు మంత్రివర్గం ఆమోదం

గుంటూరు, మేజర్ న్యూస్ : ప్రతి జర్నలిస్టుకు మూడు సెంట్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో కులగణనకు ఆంధ్రప్రదేశ్ కేబినెట్ ఆమోదం తెలిపింది. కర్నూలులో నేషనల్ లా వర్సిటీకి మరో 100 ఎకరాల భూ కేటాయింపు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. అదేవిధంగా ఫెర్రో అల్లాయిన్ పరిశ్రమలకు విద్యుత్‌పై రాయితీ వచ్చేందుకు ఆమోదంలితెలిపారు సీఎం జగన్ అధ్యక్షతన శుక్రవారం ఏపీ మంత్రివర్గ సమావేశం జరిగింది.. సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో ప్రభుత్వ శాఖలు సమర్పించిన 38 ప్రతిపాదనలపై కేబినెట్ చర్చించింది. అనంతరం పలు కీలక నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాష్ట్ర వ్యాప్తంగా 6,790 ఉన్నత పాఠశాలల్లో నైపుణ్యాభివృద్ధి కోసం కేంద్రాల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపునకు మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. కర్నూలులో నేషనల్ లా వర్సిటీకి మరో 100 ఎకరాల భూ కేటాయింపునకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. పరిశ్రమలకు కొత్త భూ కేటాయింపు విధానం, కర్నూలు జిల్లాలో 800 మెగావాట్ల పవన విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో కుల గణన, సామాజిక, ఆర్థిక అంశాల గణన చేపట్టేందుకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. పోలవరం నిర్వాసితుల ఇళ్ల పట్టాలు, స్థలాల రిజిస్ట్రేషన్‌కు స్టాంప్‌డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు, యూజర్ ఛార్జీల మినహాయింపునకు మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. ఫెర్రో అల్లాయిస్ పరిశ్రమలకు విద్యుత్‌పై రాయితీ వచ్చేందుకు ఆమోదం తెలిపింది. పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డులో పరిశ్రమల ఏర్పాటు నిర్ణయాలకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. నంద్యాల, కడప జిల్లాల్లో ఎక్రెన్ ఎనర్జీకి 902 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు 5,400 ఎకరాల భూమి కేటాయింపునకు నిర్ణయం తీసుకుంది. పిడుగురాళ్ల మున్సిపాలిటీకి చెందిన ఎకరం భూమి తనఖాపై కేబినెట్‌లో చర్చ జరిగింది. మున్సిపాలిటీలో రూ.8కోట్ల రుణ సేకరణకు అనుమతించాలని కేబినెట్‌కు పురపాలక శాఖ ప్రతిపాదించింది.

## 'కృష్ణా'లో కరువు తీవ్రం!

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : కృష్ణా నది ప్రవాహక ప్రాంతంలోని సాగునీటి జలాశయాల్లో నీటి కొరత ఏర్పడింది. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు సజావుగా సాగకపోవడం, ఎల్ నినో ప్రభావం ఏర్పడి మేఘాలు వర్షించకపోవడం వంటి కారణాలవల్ల పలు జలాశయాలు నీరు లేక వెలవెలా పోతున్నాయి. గత ఏడాది ఆగస్టు నెల చివరి నాటికి నీటితో నిండుకుండలా తోణి కిసలాడిన సలాడిన నాగార్జునసాగర్ మహాసాగరం లో నేడు సగం నీరు కూడా లేదు. దీంతో కొన్ని ప్రాంతాల్లో సాగర్ కాలువలకు సాగునీరు విడుదల చేయడం కూడా కష్టతరంగా మారింది. సాగర్ ఆయకట్టు పరిధిలో వర్షాధారంగా మెట్ట పంటలు తప్ప సాగు నీటిని వినియోగించి ఇంతవరకు వరి పంట సాగు చేసిన పరిస్థితి చాలా తక్కువగానే ఉంది. గుంటూరు జిల్లాలోని కృష్ణా డెల్టాలో ప్రతి ఏటా ఆగస్టు వేద పద్ధతిలో వరి పంట సాగు చేసేవారు. ఈ ఏడాది చాలాచోట్ల వరి నాట్లు వేస్తున్నారు. ఎద పద్ధతిలో వరి విత్తనాలు నాటిన చోట రైతులు సాగునీరు లేక కొద్దిగా నీరున్న కాల్వలకు మోటార్లు బిగించి ఉన్న నీటితో మా గాని వరి పంటలు తడుపుకుంటున్నా రు. దీనివల్ల ఈ ఏడాది వరి సాగు కి ఖర్చు భారంగా మారాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శ్రీశైలం జలాశయంలో ప్రస్తుతం 103 టీఎంసీలు, నాగార్జునసాగర్ జలాశయంలో 150 టీఎంసీల. నీరు మాత్రమే ఉందని అధికారులు చెబుతున్నారు. పశ్చిమ కనుమల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడిన నేపథ్యంలో కృష్ణా నది పరీవాహక ప్రాంతంలో కరువు పరిస్థితులు నెలకొంటున్నాయి. కృష్ణా బేసిన్‌లో ఆల్మట్టి నుంచి శ్రీశైలం , నాగార్జునసాగర్ వరకు ఉన్న అన్ని ప్రధాన జలాశయాలకు గత పది రోజులు నుండి వరద నీటి ప్రవాహం దాదాపుగా ఆగిపోయింది. ఇందుకు కారణం కృష్ణా నదికి ఎగువనకాని, సరైన వర్షాలు లేకపోవడమే అని అధికారులు చెబుతున్నారు. గత ఏడాది ఆగస్టు నెలలో కర్ణాటక ప్రాంతంలో కృష్ణా నదిలో ఉన్న ఆల్మట్టి. డ్యాం భారీ వర్షాలతో నిండింది. ప్రస్తుతం ఈ జలాశయంలోకి కేవలం 300 నుండి 400 క్యూసెక్కుల నీరు మాత్రమే చేరుతుండగా, దిగువన ఉన్న నారాయణపూర్ డ్యామ్‌లోకి ఎలాంటి వరద రావడం లేదు. ఇదిలా ఉండగా జూరాల రిజర్వాయర్‌కు అతి తక్కువ క్యూసెక్కులు, తుంగభద్ర డ్యామ్‌లోకి అసలు వరద నీరే రావటం లేదు., శ్రీశైలానికి కూడా ఇదే పరిస్థితి ఏర్పడింది. ఎగువన ఉన్న ఆల్మట్టి, నారాయణపూర్, జూరాల రిజర్వాయర్లు గత జూలై నెలాఖరు నాటికి నిండగా, తర్వాత కురిసే వర్షాలతో వచ్చే వరదను నేరుగా శ్రీశైలం జలాశయానికి విడుదల చేయాల్సి ఉంది. కాగా, ఆగస్టు ప్రారంభం నుంచి తీవ్ర వర్షాభావం నెలకొని ఉండటంతో శ్రీశైలానికి ఎగువన ఉన్న జలాశయాలకు ఎలాంటి వరద రాలేదు. శ్రీశైలం జలాశయం నిండడానికి మరో 120 టీఎంసీల వరద నీరు రావాల్సి ఉందని అధికారులు చెబుతున్నారు. శ్రీశైలం గరిష్ట నిల్వ సామర్థ్యం 215.807 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 103. టీఎంసీల నిల్వలు మాత్రమే ఉన్నాయి. మరోవైపు శ్రీశైలం నుంచి జలవిద్యుదుత్పత్తి ద్వారా తెలంగాణ దిగువకు నీళ్లను విడుదల చేస్తుండటం, పోతిరెడ్డిపాడు ద్వారా ఏపీ కాల్వలకు నీళ్లను తరలిస్తుండటంతో జలాశయంలో నిల్వలు క్రమంగాతగ్గిపోతున్నాయి. నాగార్జునసాగర్‌కు సైతం ఎలాంటి ప్రవాహంరావడం లేదు. దీనివల్ల సాగర్ ఆయకట్టులో సాగు కష్టతరమైంది. సాగర్ గరిష్ట నిల్వ సామర్థ్యం 312.05 టీఎంసీలు కాగా 150 టీఎంసీలు మాత్రమే నిల్వ ఉన్నాయి. జలాశయం నిండడానికి మరో 162 టీఎంసీల వరద రావాల్సి ఉంది. కృష్ణా పరీవాహక ప్రాంతంలో వర్షాభావ పరిస్థితులు ఇలానే కొనసాగితే రెండు తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర సాగు, తాగునీటి సమస్యలు ఉత్పన్నం అవుతాయని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉన్న నిల్వలను రెండు రాష్ట్రాలు పోటాపోటీగా వినియోగించుకుంటే వేసవిలో తాగునీటికి కటకటలాడాల్సి పరిస్థితి ఏర్పడుతుందనీ ముందుగానే ఈ రెండు ప్రభుత్వాలనుఅధికారులుహెచ్చరిస్తున్నారు. ఇటీవల రెండు రాష్ట్రాలకు కృష్ణా బోర్డు కూడా హెచ్చరిక జారీచేసినట్లుతెలుస్తోంది.. ఇటీవల నిర్వహించాల్సిన త్రిసభ్య కమిటీ భేటీని కూడా వాయిదా వేసినట్టు తెలుస్తోంది. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల ఉమ్మడి జలాశయాలైన శ్రీశైలం, నాగార్జునసాగర్ నుంచి రెండు రాష్ట్రాలకు నీటి కేటాయింపులపై చర్చించి నిర్ణయం తీసుకోవడానికి మొదట ఈ నెల 21న నిర్వహించ తలపెట్టిన త్రిసభ్య కమిటీ సమావేశాన్ని 22 లేదా 23వ తేదీలకు వాయిదా వేయాలని కృష్ణా నది యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ)ను తెలంగాణ రాష్ట్రం కోరింది. కానీ ఇంతవరకు ఈ భేటీ జరగలేదుశ్రీశైలం జలాశయం నుంచి తెలుగు గంగ,చెన్నై తాగునీటి అవసరాలకు 5 టీఎంసీలు, శ్రీశైలం కుడిగట్టు కాల్వ,గాలేరు నగరి సుజల స్రవంతి అవసరాలకు 4 టీఎంసీలు, కేసీ కాల్వకు 2.5 టీఎంసీలు, హంద్రీ నీవా సుజల స్రవంతికి 4.5 టీఎంసీలు కలుపుకుని 16 టీఎంసీలనుకేటాయించాలని ఇటీవల ఏపీ ప్రభుత్వం కృష్ణా బోర్డునుకోరింది.తెలంగాణ రాష్ట్ర అవసరాలను సైతం తెలియజేయాలని కృష్ణా బోర్డు ఇక్కడి ప్రభుత్వానికి లేఖ రాసింది. దీనిపై ఇంతవరకు ఎలాంటి నిర్ణయంతీసుకోలేదు.దీనిపై తెలంగాణనీటిపారుదల శాఖ అధికారులు తాము ఇతర సమావేశాల్లో పాల్గొనాల్సి ఉండడంతో త్రిసభ్యకమిటీసమావేశాన్ని మరో తేదీకి వాయిదా వేయాలని కోరినట్లు తెలిసింది.

# ఆరుతడి పంటలకు సాగునీరిచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలి

జూలకంటి బ్రహ్మారెడ్డి



మాచర్ల, మేజర్‌న్యూస్: పంటలకు సాగు నీరు ఇచ్చి ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకోవాలని మాచర్ల నియోజకవర్గ ఇన్చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తీవ్ర వర్షాభావం పరిస్థితులతో రైతులు అల్లాడుతున్నా వ్యవసాయ అధికారులు,ఇరిగేషన్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తున్నారని, నాగార్జున సాగర్ ఆయకట్టు పరిధిలో కనీసం ఆరుతడి పంటలకు కూడా నీరు ఇవ్వలేకపోవడంలో ప్రభుత్వం మరియు అధికారుల నిర్లక్ష్యం ప్రస్ఫుటంగా కనిపిస్తోందని, గత నెల నీటిపా రుదల సలహా మండలి సమావేశంలో ఇరిగేషన్ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ మాగాణి వేసుకోవద్దు ఆరు తడి పంటలు వేసుకోండి అని చెప్పారన్నారు. రైతాంగం మొత్తం ప్రభుత్వం మీద నమ్మకంతో ఆరుతడి పంటలు సాగు చేశారని, కానీ నేడు ప్రభుత్వం ఆరుతడి పంటలకు సైతం నీళ్లివ్వకుండా చేతులు ఎత్తేసిన పరిస్థితి కనపడుతుందని, ముఖ్యంగా మాచర్ల నియోకవర్గంలో వర్షాలు లేక, బోర్లలో నీళ్లు రాక కళ్లముందే పంటలు ఎండి పోతుంటే దిక్కుతోచని స్థితిలో రైతులు ఆత్మహత్యే శరణ్యం అంటున్నారన్నారు. పల్నాడు జిల్లాలో 17 మడలాలను కరువు మండ లాలుగా గుర్తించిందని స్వయంగా కలెక్టర్ చెప్పినా కానీ వాటిని కరువు మండలాల జాబితా లో ప్రకటించలేక పోవటం రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి కనపడుతుందని అన్నారు. రాష్ట్రం ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల గెజిట్‌లో కనీసం పల్నాడు జిల్లాలో ఒక్క మండలం కూడా ప్రకటించకపోవడం ఏంటని ప్రశ్నిం చారు.స్థానిక ఎమ్మెల్యే సొంత మండలం వెల్దుర్తిలోనే ఇటీవల పలువురు రైతులు అప్పుల బాధతో ఆత్మ హత్య చేసుకున్న సంఘట నలు కనపడటం లేదా అని ప్రశ్నించారు. రైతులు ఒక్కో ఎకరాకు దాదాపు లక్ష రూపాయలు పెట్టుబడులు పెట్టి కాలువలు రాక,బోర్ల లో నీళ్లు లేక అల్లాడుతున్నారన్నారు. వైఎస్సార్ జలసిరి పథకం అంటూ ఎండా కాలంలో హడావుడి చేసిన బోరు బండ్లు ఇప్పుడు ఎక్కడ ఉన్నాయని ప్రశ్నించారు. ప్రభుత్వం కనీసం రైతుల బోర్లకు సక్రమంగా కరెంటు ఇవ్వలేక మోటార్లు కాలి పోతూ, ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేయక రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉందన్నారు. వాస్తవ పరిస్థితుల ను గమనించి ప్రభుత్వం ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడి,రైతులకు కనీసం ఆరు తడి పంటలకు అయినా నీరిచ్చి ఎండి పోతున్న పంటలను కాపాడా లని అలాగే అప్పుల బాధలతో ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వాన్ని బ్రహ్మారెడ్డి కోరారు.

# చంద్రబాబుని గెలిపిద్దాం... భవిష్యత్తుని కాపాడుకుందాం..!!

"కన్నా" పిలుపు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: సత్తెనపల్లి పట్టణంలోని 12,13వ వార్డుల్లో "బాబు షూరిటీ - భవిష్యత్తుకి గ్యారెంటీ" కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు, సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. "కన్నా" వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి "మినీ మేనిఫెస్టో లోని" అంశాలను ప్రజలకు వివరించి వాటికి సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ... రాష్ట్రానికి, నియోజకవర్గానికి నియంత, రాక్షస పరిపాలన నుండి విముక్తి కల్పిద్దాం అని వార్డు ప్రజలకు తెలియజేశారు. అంతేకాకుండా చంద్రబాబును గెలిపించుకొని భవిష్యత్తును కాపాడుకుందామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ ఎల్లినేడి రామస్వామి, మాజీ వైస్ చైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి చౌటా శ్రీనివాసరావు, జిల్లా అధికార ప్రతినిధి పూజల చిన వెంకట కోటయ్య, జిల్లా ఉపాధ్యక్షులు గన్నమనేని శ్రీనివాసరావు, వార్డు ఇన్చార్జీలు పొట్ల ఆంజనేయులు, మార్కెట్ రాజు, ఆర్ఎంపి సుభాని, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు గొర్రెపాటి సుశీల, పట్టణ మహిళా అధ్యక్షురాలు ఎల్లినేడి లక్ష్మీ తులసి, పట్టణ, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ పల్నాడు జిల్లా ప్రథమ మహాసభ జయప్రదం చేయండి

మునగోటి శ్రీనివాసరావు



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: ఈనెల 11న ఏఐటీయూసీ పల్నాడు జిల్లా ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని పెదకూరపాడు నియోజకవర్గ ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు సిపిఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పెద్దకూరపాడు లో శుక్రవారం హమాలీల ఆధ్వర్యంలో కరపత్రాలను పంపిణీ చేచి ఆవిష్కరించారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏఐటీయూసీ దేశ వాణిజ్య రాజధాని ముంబై నగరంలో 1920 లో అక్టోబర్ 31న పురుడు పోసుకుంది రోజుకు 13 నుండి 14 గంటలు పనిచేయించుకుంటూ అరకోర వేతనాలు ఇస్తూ నాటి పాలకులు యజమానులు కార్మికులతో వెట్టి చాకిరి చేయించు కునేవారు. హక్కుల గురించి అడిగే స్థితి లేదు ఈ దయనీయ పరిస్థితుల్లో ఏఐటీయూసీ కార్మికులకు అండగా ఆవిర్భవిం చిందని నాటి నుండి నేటి వరకు కార్మికులకు అండగా ఉంటూ 8 గంటల పని దినాలు కోసం పోరాటాలు చేసి విజయం సాధించిందని కార్మికులు కనీస వేతనం కోసం అలుపె రగని పోరాటం చేస్తుందని ఇటువంటి కార్మిక సంఘం ఏఐటీ యూసీ పల్నాడు జిల్లా ప్రథమ మహాసభ ఈనెల 11వ తేదీన నరసరావుపేటలో జరుగుతున్న సందర్భంగా పెదకూరపాడు నియోజవర్గం నుండి కార్మికులు వేలాదిగా తరలి రావాలని శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీ యూసీ కార్యదర్శి టి ప్రసాదు శేఖర్ సుధాకర్ సాంబశివరావు చిన్ని రాజారత్నం కోటి మల్లీశ్వరి నాగమణి తదితరులు పాల్గొని కరపత్రం ఆవిష్కరించి పంపిణీ చేశారు.

# జన సైనికునికి ఆర్థిక సహాయం



మాచర్ల, మేజర్‌న్యూస్: నియోజకవర్గం జనసేన పార్టీ ఆధ్వర్యంలో మాచర్ల మండల జనసేన ఉపాధ్యక్షుడు కూరాకుల నాగేశ్వరరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద చికిత్స పొందు తున్నారు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు శుక్రవారం నాగేశ్వరరావు నివాసం ఉండే జమ్మలమడక గ్రామానికి వెళ్లి పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజే శారు. శుక్రవారం నాగేశ్వరరావు పుట్టిన రోజు కావడంతో కుటుంబ సభ్యుల సమ క్షంలో ఆయన పుట్టినరోజును పార్టీ నాయ కులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి పులి హరి. మాచర్ల మండల అధ్యక్షుడు గుండెబోయిన సాంబశివరావు జనసేన నాయకులు కొప్పుల వెంకటరమణ రుద్రాల రవి. కొత్త రామ లక్ష్మయ్య కొత్త గోపి గోపినేడి శ్రీనివాసరావు. కాకర్ల సాయి. స్థానిక నాయకులు అంకారావు జన సైనికులు పాల్గొన్నారు.

# పాదయాత్రకు అనుమతి ఇవ్వకుంటే కోర్టుకు వెళ్తాం: బొర్రా వెంకట అప్పారావు



సత్తెనపల్లి, మేజర్‌న్యూస్: బొర్ర వెంకట అప్పారావు గారి ఆధ్వర్యంలో జరుగుతున్న జనసేన- తెలుగుదేశం సంకల్ప యాత్రను పోలీసులు అడ్డుకున్న క్రమంలో సత్తెనపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో రెండవ రోజు చేపట్టిన రిలే నిరాహార దీక్షను కొనసాగించారు. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో జనసేన నాయకులు బొర్రా వెంకట అప్పా రావు మాట్లాడుతూ.. జనసేన నిర్వహించే కార్యక్రమాలకు,సభలకు డబ్బు ఖర్చు చేయాల్సిన అవసరం లేదని, ప్రేమాభిమానాలతోనే జనసైనికులు, వీర మహిళలు స్వచ్ఛందంగా వస్తారని అన్నారు. పాదయాత్రకు అనుమతి ఇవ్వకుంటే కోర్టుకు వెళ్తామన్నారు. మెగా కుటుంబంతో నాకు అనుబంధం ఈనా టిది కాదన్నారు.తను ఎవరి మాటలు పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. పవన్ కళ్యాణ్ ను ప్యాకేజి స్టార్, మూడు పెళ్లిళ్ల, దత్తపుత్రుడు అని మంత్రి ఇక్కడి మంత్రి అంబటి రాంబాబు అంటున్నా రని.. ఆయన వైయస్సార్ కుటుంబానికి వీరాభిమాని అని అన్నారు. గ్రామాల్లో పాదయాత్ర చేస్తూ తిరుగుతుంటే నాకు వైసీపీ వాళ్ళ నుండి ప్రాణ హాని ఉందని పోలీసులు అంటున్నారు.నాకు జనసేన వీరామహిళలు, జనసైనికులు, మెగాస్టార్ చిరంజీవి పవన్ కళ్యాణ్ అభిమానుల అండగా వున్నారు,నన్ను ఎవ్వరూ ఏమీ చేయలేరు.నేను సత్తెనపల్లి నియోజకవర్గం లో పాదయాత్ర చేసి తీరుతాను అని బొర్రా అప్పారావు స్పష్టం చేశారు. ఈ రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి వెంకట సాంబశివరావు, జనసేన పార్టీ లీగల్ సెల్ జాయింట్ సెక్రటరీ బయ్యవరపు నరసింహా రావు, జనసేన సత్తెనపల్లి మండల అధ్యక్షుడు నాదెండ్ల నాగేశ్వరరావు, నకరికల్లు మండల అధ్యక్షురాలు తాడు వాయి లక్ష్మి,సత్తెనపల్లి జనసేన సీనియర్ నాయకులు కొమ్మిశెట్టి అర్జునరావు,జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యుడు బత్తుల కేశవ, 7 వార్డ్ కౌన్సిలర్ రంగిశెట్టి సుమన్, వినుకొండ జనసేన నాయకులు వెంకటేశ్వర్లు, నరేంద్ర, పూర్ణ చంద్రరావు, ఫిరంగిపురం జనసేన నాయకులు గుగ్గిళం సురేష్, రఫీ తదితర జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుల ద్రోహి సైకో సీఎం జగన్ రెడ్డి



పెదకూరపాడు. మేజర్‌న్యూస్: పెదకూరపాడు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ పిలుపు మేరకు అచ్చంపేట మండలం తాళ్ళచెరువు గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ మరియు మన ఇంటికి మన కొమ్మాలపాటి కార్యక్రమంలో భాగంగా బాబు గారు పెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళు నాయకులు ఇంటింటికి వెళ్లి పథకాల గురించి వివరిస్తూ రిజిస్ట్రేషన్ చేస్తూ, సైకో సీఎం రైతులకు నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయకుండా నాసిరకరమైన విత్తనాలు డీలర్లు చేత అందించి రైతుల్ని నడ్డి విరిసిన జగన్ రెడ్డి అని నాయకుల ధ్వజమెత్తారు, గత చంద్రబాబు గారి ప్రభుత్వంలో రైతులకు సబ్సిడీ మీద పై విత్తనాలు ఇచ్చి మరియు తైవాన్స్ స్ప్రేర్లు ట్రాక్టర్లు రోటవేటర్లు వరి జొన్న కోసే మిషన్లో రైతుకు కావలసిన పనిముట్లు అన్ని అందించిన ఘనత ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం అని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం క్లస్టర్ ఇంచార్జి బత్తుల శ్రీనివాస రావు గ్రామ పార్టీ అధ్యక్షులు గాదె ఎన్నారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు రేపూడి తామస్ జంగం చెవిరెడ్డి వెనిగండ్లకు కోటయ్య షేక్ కాసుల తుమ్మ కిషోర్ రెడ్డి తుపాకుల వెంకటేశ్వర్లు ఏరువా బాలశివరెడ్డి రాయుడు సాంబశి వుడు ఎడ్లపల్లి బుచ్చిబాబు తిరువయుపాటి ఆంజనేయులు సందె పోగు కిరణ్ కోట చంటి సందె పోగు వెంకట్రావు గుండె పోగు కిషోర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నాడు నేడు పనులు పరిశీలించిన కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యార్థులకు నాడు నేడు అనే వినూత్నమైన కార్యక్రమం ప్రవేశపెట్టి విశేషంగా విద్యార్థిని విద్యా ర్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందిస్తున్నారని 10వ వార్డు కౌన్సిలర్ మౌలాలి అన్నారు. శుక్రవారం ఆయన పదో వార్డులోని మున్సిపల్ స్కూల్లో జరుగుతున్న నాడు నేడు పనులు, మధ్యాహ్న భోజన పథకం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్య వైద్యం కోసం అనేక పథ కాలు ప్రవేశపెట్టి చిత్తశుద్ధితో అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమే అన్నారు. రాష్ట్ర వైద్యారో గ్య శాఖ మంత్రి విడదల రజిని ఆదేశాలతో చిలకలూరిపే ట పదో వార్డులోని మున్సిపల్ పరిధిలో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మౌలాలీ వెంట స్కూలు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఉన్నారు.

# 19, 20వార్డులో రఫాని పర్యటన



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: పట్టణంలోని 19వ, 20వ వార్డులలో ఉన్న మంచినీరు, మురుగునీరు సమస్యలను శుక్రవారం మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో మంచినీటి సమస్య లేదన్నారు. ఇటీవలనే చెరువుకు నీరు పెట్టడం జరిగిందన్నారు. అయినప్పటికి ఎండలు మెండుగా కాస్తున్నందువల్ల ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని చూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వేటపాలెం సుభాని, మున్సిపల్ ఏఈ జ్యోతి, ప్రకాష్, సచివాల సిబ్బంది వున్నారు.

# షాపుకు షాపుకు మధ్య దూరం ఉండే విధంగా అనుమతులు ఇవ్వాలి : గీతాంజలి శర్మ



తెనాలి, మేజర్ న్యూస్ : అన్ని ప్రభుత్వ శాఖలమధ్య సమన్వయంతో దీపావళి మందు గుండు సామాగ్రి విక్రయించే షాపులను సమన్వయంతో నిర్వహించాలని సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ అన్నారు. డివిజన్ లోని తహసిల్దార్లు, ప్లానింగ్, పోలీసు, ఫైర్, విద్యుత్, షాపుల యజమానులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో షాపుకు- షాపుకు మధ్య దూరం ఉండాలని అనుమతులు జారీ చేసేటప్పుడు ప్రజా సమూహాలకు దూరంగా ఉండేవిధంగా చూడాలని అన్నారు. షాపులమధ్య ఇసకతో నిండిన బకెట్లు ఇత్యాది జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డివిజన్లోని తహసిల్దారులు మునిసిపల్ కమిషనర్లు, విద్యూత్ పోలీస్ అధికారులు, ఫైర్ ఆఫీసర్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 4,5 తేదీల్లో ముసాయిదా ఓటరు జాబితా పేర్లు పరిశీలన

గుంటూరు, మేజర్ న్యూస్ : ముసాయిదా ఓటర్ల జాబితాలో తమ పేర్లను పరిశీలించుకోవడానికి క్లైయిమ్స్, అబ్జెక్షన్స్ తెలపడానికి నవంబర్ 4 5 తేదీలలో రెండు రోజులపాటు స్పెషల్ క్యాంపెయిన్ డే ను నిర్వహిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ముసాయిదా ఓటర్ల జాబితా పోలింగ్ కేంద్రాలలో అందుబాటులో ఉంటాయి. బిఎల్ఓ లు వారికి కేటాయించిన పోలింగ్ బూత్ ల వద్ద జాబితా , యంటీ ఫారాలతో పాటు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విధులు నిర్వహించాలని తెలిపారు. సూపర్ వైజర్లు , ఈఆర్ఓ లు, ఏఇఆర్ఓ లు బిఎల్ఓ లు పోలింగ్ బూత్ ల వద్ద వుండి విధులు నిర్వహించేటట్లు మానిటర్ చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా ఎన్నికల అధికారి అయిన జిల్లా కలెక్టర్ శనివారం , ఆదివారం రెండు రోజులు ర్యాండమ్ గా పోలింగ్ బూత్ లను పరిశీలిస్తారని తెలియజేయడం జరిగింది.

## నేడు గుంటూరులో సామాజిక సాధికార బస్సు యాత్ర



గుంటూరు, మేజర్ న్యూస్ : వై.యస్.అర్.కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సామాజిక సాధికార బస్సు యాత్రకు సంబంధించి రేపు 4వ తారీఖు (అనగా శనివారం)పొన్నూరు రోడ్డులోని వైయస్సార్ విగ్రహం నుండి మాయాబజార్ వరకు జరుగు ర్యాలీ మరియు మాయాబజార్ నందు నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు సంబంధించిన ఏర్పాట్ల పై గుంటూరు తూర్పు నియోజకవర్గం లోని వై ఎస్ ఆర్ సి పి ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే ముస్తఫా కార్యాలయం నందు శుక్రవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి దిశా- నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలోగుంటూరు నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు గారు, వైకాపా గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నూరి ఫాతిమాలి గారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గులాం రసూల్,గుంటూరు జిల్లా వక్ఫ్ బోర్డు ప్రెసిడెంట్ షేక్ కర్నూమా,వివిధ డివిజన్ల కార్పొరేటర్లు,వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు,డైరెక్టర్లు, వైఎస్ఆర్సిపి నాయకులు వాకా శ్రీనివాసరెడ్డి(బెంజ్),తోట ఆంజనేయులు, సుధాకర్ రెడ్డి,పార్టీ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



సామాజిక సాధికార బస్సు యాత్రలో భాగంగా ఇన్ఫ్లుయన్సర్స్ తో మాట్లాడుతున్న మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణ రెడ్డి, పక్కన ఎంపీ విజయసాయిరెడ్డి, తదితరులు.

# ప్లాస్టిక్ అమ్మకాన్ని నిలిపివేయాలి:మున్సిపల్ కమిషనర్ జస్వంతరావు



తెనాలి,మేజర్ న్యూస్: జాతీయ హరిత ట్రిబ్యునల్ వారి నిబంధనల మేరకు పట్టణంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల అమ్మకాన్ని పూర్తిగా నిలిపివేయాలని,అదే విధంగా ప్రజలు కూడా వీటి వాడకాన్ని ఆపివేసి, పర్యావరణ పరిరక్షణకు సహకరిం చాలని మునిసిపల్ కమిష నర్ యం.జశ్వంత్ రావు వ్యాపార స్తులకు, ప్రజలకు తెలియచేశారు. వినియేగదారులు కూరగాయలకు మార్కెట్‌కు వచ్చేటప్పుడు గుడ్డ సం చులను, మటన్, చికెన్ కొరకు వచ్చేట ప్పుడు స్టీల్ బాక్స్‌లను తెచ్చుకోవటం అలవాటు చేసుకోవాలని ఆయన సూచించారు. పట్టణంలో విచ్చల విడిగా ఉన్న నిషేధిత ప్లాస్టిక్ వస్తువు లపై శుక్రవారం పురపాలక సంఘ సిబ్బంది తనిఖీలు చేపట్టారు. హెూల్ సేల్ షాప్ లలో,రోడ్ల వెంట వ్యాపారాలు చేసే దుకాణాలలో తనిఖీలు చేసి,నిషేధించబడిన ప్లాస్టిక్ వస్తువులను స్వాధీన పరచుకుని, అపరాధ రుసుములు వసూలు చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో శానిటరి ఇన్స్పెక్టర్లు ఆకురాతి రామచంద్రరావు, గుమ్మడి ప్రసాద్, శానిటేషన్ సెక్రటరీలు జీ.నాగేశ్వరరావు, కె.సురేష్, పి. శాంత కుమారి, కె.శ్రీనాథ్, వై.నాగ మల్లేశ్వరరావు, ఏ.ఉమామహేశ్వరరావు, కె.నాగరాజు, టి.శ్రీనివాస్,నగరదీపికలు రిజ్వాన, షర్మిల, సురేఖ, ఇంతియాజ్, మరియమ్మ, భారతి, మాధవి, శానిటరి మేస్త్రీ రవీంద్ర పాల్గొన్నారు.

# ఐదేళ్లుగా కుంటుపడిన ముస్లిం షాదీ ఖానా నిర్మాణం పనులు

**సందర్శించిన ముస్లిం మైనార్టీ టిడిపి నాయకులు ఆరోపణ**

**షాది ఖానా నిర్మాణం పూర్తి చేసి ప్రజా ప్రతినిధులు చిత్తశుద్ధి చాటుకోవాలి**

పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : పొన్నూరు పట్టణంలోని 25 వ వార్డులో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఐదేళ్ల క్రితం శంకుస్థాపన చేసిన ముస్లిం షాది ఖానా ఇప్పటివరకు నిర్మాణానికి నోచు కోలేదని స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరోపించారు. శుక్రవారం స్థానిక ముస్లిం మైనారిటీ తెలుగుదేశం పార్టీ నాయకులు 25 వార్డులో పునాదులుకే పరిమితమైన ముస్లిం షాదీ ఖానాను సందర్శించారు. ఎన్నికల ముందు ముస్లింల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం ముస్లింల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని వారు విమర్శించారు. ఎన్నికల్లో గెలిచిన వెంటనే షాది ఖానాను నిర్మాణం పూర్తి చేస్తామన్న ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య తన ఐదేళ్ల పదవీకాలం పూర్తి కావస్తున్నప్పటికీ షాదీ ఖానా నిర్మాణంలో



ఒక్క ఇటుకురాయి కూడా వేయకపోవడం అన్యాయం అని ఆవేదన వ్యక్తం చేశారు, ఆరు నెలల క్రితం ముస్లింలు షాదీ ఖానాకు 25 లక్షల రూపాయలు కేటాయించామని ఎమ్మెల్యే రోశయ్య ప్రకటించారని తెలిపారు. ఏదో ఘనకార్యం చేసినట్టు గొప్పలు చెప్పారని ఎద్దేవా చేశారు. షాది ఖానా నిర్మాణం పూర్తికాకుండానే సౌకర్యాల కొరకు 25 లక్షలు నిధులు మంజూరు చేసినట్లు ప్రకటించి ముస్లింలను మరొకసారి మోసగించారని విమర్శించారు. ఇప్పటివరకు ప్రకటించిన 25 లక్షల రూపాయలు నిధులు మంజూరు కాలేదని వారు విమర్శించారు. ఇకనైనా మాయ మాటలు కట్టిపెట్టి ముస్లిం షాది ఖానాను పూర్తిగా నిర్మించాలని తెలుగు దేశం పార్టీ ముస్లిం మైనార్టీ నేతలు కోరుతున్నారు. షాది ఖానా పూర్తి చేసి నిజంగా ముస్లిం పై మీకున్న చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ అధ్యక్షులు పఠాన్ ఫైరోజు ఖాన్, టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు అహ్మద్ ఖాన్, జానీ భాష బేగ్, మాజీ కౌన్సిలర్ సిలార్ భాష లతో పాటు షేక్ బాజీ సాహెబ్, సయ్యద్ ఇస్మాయిల్, అబ్దుల్లా మేస్త్రి ,కరిముల్లా బాజీ, అబ్దుల్ మజీద,జానీ, సుభాని, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఐఏఎస్ అధికారి దాయాచారి సతీమణి కన్నుమూత



తెనాలిరూరల్,మేజర్ న్యూస్:రూరల్ మండలం కొలకలూరు గ్రామానికి చెందిన మాజీ ఐఏఎస్ అధికారి పొన్నెకంటి దాయాచారి సతీమణి శోభన దాయాచారి(70) గురువారం మృతిచెందారు.గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ లోని స్వగృహంలో మృతిచెందారు. జూబ్లీహిల్స్ లోని మహాప్రస్థానంలో శుక్రవారం ఉదయం 10.30 ఆమె అంత్యక్రియలు జరుగును.ఈమెకు ఇద్దరు ఆడ పిల్లలు.ఈమె మృతి పట్ల కొలకలూరు గ్రామస్థులు సంతానం తెలిపారు.